# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 20, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు




## కొలువుదీరిన గణనాథులు



- పూజల్లో పాల్గొన్న మంత్రి జగదీష్‌రెడ్డి
- వినాయక మండపాలను తనిఖీ చేసిన పోలీసులు

ప్రభాతవార్త సూర్యాపేట : జిల్లాలో వినాయకచవితి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయక నవరాత్రుల్లో భాగంగా గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్లలో విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు.

16 లో...

# ఇంటింటికి కాంగ్రెస్


## గ్యారంటీ కార్డులతో ప్రజల్లోకి



పెన్‌పహాడ్‌మండలంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచార దృశ్యం

ప్రభాతవార్త సూర్యాపేట : తుక్కుగూడ కాంగ్రెస్ విజయభేరి బహిరంగసభలో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ కార్డుల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు నిమగ్నమయ్యారు. ఈ నెల 17న తుక్కుగూడ సభలో గ్యారంటీ కార్డులు ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆరు గ్యారంటీ కార్డులు ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉపయోగపడే విధంగా ఉండడంతో జరగబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పక్షాన ఉంటారని నాయకులు భావిస్తున్నారు.


వివరాలు 2 లో..



# ఒక్క తడి చాలు... బయటపడతాయి

- ఆయకట్టులో అన్నదాతల పరేషాన్
- వర్షాలు పడకపోతే అంతే సంగతులు
- మళ్లీ ఆకాశం వైపుకు రైతుల చూపు
- కనీసం చెరువులన్నా....నింపండి

గరిడేపల్లి, ప్రభాతవార్త : సాగునీరు ఆలస్యమైన వస్తాయని ఆశపడి నిరాశ చెందిన ఆయకట్టు రైతాంగం ధైర్యం చేసి వేసిన పంట దక్కుతుందా.... అనేది ప్రశ్నార్థకంగా మారింది... సాగునీరు రాకపోయినా... వర్షాలు, భూగర్భజలాలు కాపాడుతాయనే నమ్మకంతో వేసిన పంటలు చేతికి వస్తాయా అన్న ఆందోళనలో ఆయకట్టు అన్నదాతలు కొట్టుమిట్టాడుతు న్నారు. ఆగస్టు చివరివారంలో లేదా సెప్టెంబర్‌లోనైనా సాగర్ రిజర్వాయర్‌కు వరద రాకపోతుందా వస్తే సెప్టెంబర్ చివరి వారంలో సాగునీరందినా వేసిన పంటలన్నీ బయటపడుతాయనే ఆశలన్నీ ఆవిరైపోతున్నాయి. కనీసం నీటిమట్టానికి రిజర్వాయర్ చేరుకుంటే ఆరు తడులైనా అమలు చేస్తే చాలు చేసిన కష్టం వృదా కాకుండ వేసిన పంటలు బయటపడే అవకాశం ఉంటుదనే ఆలోచనలతో రైతాంగం ఇదిగో... అదిగో... అంటు వేసిన పంటలవైపు.... ఆకాశంవైపు.... సాగర్ రిజర్వాయర్ వైపు చంపుకోలేని ఆశలు మదిలో ఆరాటం చేస్తున్నాయి...



నీటికోసం ఎదురుచూస్తున్న ఏపుగా పెరిగిన వరి పొలం

సాగునీరందక రైతులు వదిలివేసిన పంటపొలం

2 లో..

## నల్లగొండ జిల్లాలో ఘోర ప్రమాదం



- గుర్తు తెలియని వాహనం ఢీ కొని వాకింగ్ దంపతులు మృతి
- పొనగల్లులో విషాదఛాయలు

9 లో

## ఆలేరు హస్తం శ్రేణుల్లో ఉత్కంఠ

బీర్ల ఐలయ్యకే అధిష్టానం గ్రీన్ సిగ్నల్



గుండాల, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితా రేపో .. మాపో విడుదలయ్యే అవకాశాలు ఉండడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది. ఆలేరు నియోజకవర్గంలో ప్రస్తుత పీసీసీ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య వైపే అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీ తరుపున ఆలేరు నియోజకవర్గంలో 17 మంది పోటీలో ఉన్నప్పటికి ధరఖాస్తు చేసిన వారిలో ఎవరికి టిక్కెట్ వరిస్తుందనేది ప్రధానంగా చర్చకు దారి తీసింది. కాంగ్రెస్ పార్టీలో గాడ్ ఫాదర్స్‌గా ఉండి ఆర్థికంగా కొంత బలంగా ఉన్న వాళ్ళు ఎవరు పోటీ చేయాలని అనుకున్న వారికి అవకాశాలు దక్కేవి.. పార్టీ కోసం పనిచేసిన వాళ్ల పరిస్థితులు అగమ్యగోచరంగామారేవి.

2 లో

# ఒక్క తడి చాలు... బయటపడతాయి

మొదటి పేజీ తరువాయి

కాని ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు రైతుల ఆశలపై మబ్బులు కమ్మేస్తున్నాయి. దీంతో రోజు  రోజుకు ఆయ కట్టు రైతుల్లో ఆందోళన పెరుగుతుంది. వారంరోజుల క్రితం పంటలు ఎండిపోతున్నాయినే తరుణంలో వర్షం పడింది ఇప్పుడు సరైన వర్షం రాక  వారం రోజులు దాటుతుంది. దీంతో మళ్లి రైతుల గుండెల్లో గుబులు మొదలయ్యింది. ప్రస్తుతం బోర్లు, బావుల కింద వేసిన పంటలు ఒక మోస్తరుగా ఉన్నాయి. రెండు రోజులుగా బావుల్లో, బోర్లలో భూగర్భజలాలు తగ్గుముఖం పట్టినట్లుగా రైతులు తెలిపారు. ఇక సాగర్ నీటిపై ఆధారపడిన పొలాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. ఇటివల కురిసిన వర్షాలు వాటిని కూడా రక్షించాయి..కాని మళ్లి యదారాజ తథప్రజా అన్నచందంగా పరిస్థితి తయారైంది. కాలువ, బోర్లు, బావుల ఆధారంగా దాదాపు ఆయకట్టులో 80నుంచి 90శాతం వరకు పంటలు సాగుచేశారు. వీటిలో కేవలం సాగర్ కాలువ ఆధారంగా వేసిన పంటలు 20శాతం వరకు ఎండిపోయాయి. ఇక ఒకటి రెండు సార్లు కురిసిన వర్షాలతో ప్రాణం పోసుకున్న మిగిలిన పంటల పరిస్థితి కూడా ఆందోళనగా తయారైంది. రెండు రోజుల్లో  వర్షం పడకపోతే భూగర్భ జలాలు తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయని, ఇప్పటికే కొన్నిచోట్ల బావులలో నీరు రోజురోజుకు ఇంకిపోతున్నాయన్న విషయాన్ని గమనించినట్లు రైతులు తెలిపారు.

**ఒక్క తడి ఇస్తే చాలు.....**

సాగర్ రిజర్వాయర్‌లో మంగళవారం ఉదయానికి 524.9 నీటిమట్టం నమోదయ్యింది. ఇప్పుడు అధికారులు ఆలోచించి ఆయకట్టుకు ఒక తడి సాగునీటిని అందిస్తే పంటలన్నీ బయటపడుతాయని లేని పక్షంలో కనీసం చెరువులనీ న్నంటిని సాగర్ నీటితో నింపితే భూగర్భజలాలు పెరిగి బావులు, బోర్ల కింద వేసిన పంటల న్నీ బయటపడుతాయని రైతులు తెలిపారు. ఆయకట్టులోని పరిస్థితిని సంబంధిత అధికారులు, శాసనసభ్యులు చొరవ తీసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆయకట్టు రైతాంగం కోరుతుంది. సరైన వర్షాలు కురవకపోయినా..... ఒక తడి సాగునీటిని విడుదల చేయకపోయినా ఆయకట్టులో 90శాతం పంటలు ఎండిపోవ టం ఖాయమని రైతులు వ్యక్తం చేయటం ఆందోళన కలిగిస్తుంది. ఈవిషయంపై ఎన్‌ఎస్‌పి అధికారులు స్పష్టమైన అవగాహనతో నీటి వాటాలను తేల్చి లేదా కనీసం పక్క ప్రభుత్వాన్ని ఒప్పించైనా సర్దుబాటు చేసుకునేలా చర్యలు తీసుకుని ఒక్క తడిని అందించే విషయాన్ని పాలకుల దృష్టికి తీసుకెళ్లాలని రైతాంగం కోరుతుంది. అయితే ఈనెల 30 వరకు సాగు నీటి యాజమాన్యం ఎలాంటి సమావేశాలు నిర్వహించటంలేదని, వచ్చే నెల మొదటి వారంలో సమావేశం ఉండే అవకాశం ఉన్నట్లు సంబంధిత అధికారుల ద్వారా సమాచారం. ఏది ఏమైనప్పటికి చేతులు కాలాక ఆకులు పట్టుకోవటం కంటె ఆయకట్టులోని ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను అర్థం చేసుకుని సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటే రైతాంగం ఊపిరిపీల్చుకుంటుందనే విషయం వాస్తవం.

**తాగునీటి అవసరాలకోసం.....**

సాగర  రిజర్వాయర్‌కు ఇక వరదనీరు రావటం తక్కువేనని, ఉన్న నీటిని వచ్చే వేసవిలో తాగునీటి అవసరాలకు వినియోగించాలనే ఆలోచలనతో అధికార యంత్రాంగం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుత పరిస్థితి అనుకూలంగా లేదని, నీటి వినియోగంలో ముందుచూపు లేకుంటే వచ్చే వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఆలోచనలతో అధికారులు ఉన్నట్లు తెలిసింది. తెలంగాణ రాష్ట్ర కృష్ణాయాజమాన్యం బోర్డు అధికారుల ఆలోచనపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకుంటే ఆయకట్టుకు ఆరుతడులు ఇవ్వటం కష్టమే. ఆయకట్టులో పరిస్థితిని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి వినిపించి వత్తిడి తెచ్చి ఒప్పించి ఆరుతడుల రూపంలో సాగునీటిని విడుదల చేస్తే వేసిన పంటలకు మేలు జరుగుతుందని రైతులు అంటున్నారు.

**సాగర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలి - రైతు సీతారాంరెడ్డి (కల్మల్‌చెర్వు)**



సాగర్ ఆయకట్టులో ఒక్క తడి అయినా సాగునీటిని అందిస్తే వేసిన పంటలు బయటపడే అవకాశం ఉంటుందని ప్రభుత్వం వెంటనే సాగర్ నీటిని విడుదల చేయాలని గరిడేపల్లి మండలం కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన రైతు మూలగుండ్ల సీతారాంరెడ్డి కోరారు. అడపాదడపా కురుస్తున్న వర్షాలతో గట్టెక్కుతున్నప్పటికి  నిరంతరం రైతులు ఆందోళనకు గురవుతున్నారని, మరో రెండురోజుల పాటు వర్షం కురవకపోతే పంటలు కష్టమేనని పాలకులు ఆయకట్టును ఆదుకోవాల్సిన అవ సరం ఉందని పరిస్థితిని అర్థం చేసుకుని ఒక్క తడిని అందిస్తే చాలావరకు మేలు జరుగుతుందనటంలో సందేహంలేదన్నారు.

**కనీసం చెరువులైనా నింపాలి - రైతు సర్వారెడ్డి(లక్ష్మిపురం)**



ఒక్క తడి ఇవ్వకున్నా కనీసం చెరువులైనా నింపాలని గరిడేపల్లి మండలం లక్ష్మిపురం గ్రామానికి చెందిన రైతు కుసుమ సర్వారెడ్డి కోరారు. ఆయకట్టులో పరిస్థితిని అర్థచేసుకుని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయంలో ఆలస్యమైనా, రెండురోజుల్లో వర్షాలు కురవక పోయినా నష్టం ఎక్కువగా ఉంటుందని, ఇప్పటికే భూగర్భజలాలు తగ్గుముఖం పట్టాయని సరైన వర్షం కురవకపోతే 80శాతం పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆలేరు హస్తం శ్రేణుల్లో ఉత్కంఠ

మొదటి పేజీ తరువాయి

కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అభ్యర్థుల ఎంపిక విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ సారి ఎలాగైనా అధికారంలోకి రావాలన్న సంకల్పంతో పార్టీ అధిష్టానం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. పైరవీలు, పాత, కొత్త అన్న తేడాలు లేకుండా తప్పకుండా గెలుస్తారన్న వారికే టికెట్లు ఇవ్వాలని అధిష్టానం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది. ఈ మేరకు ఇప్పటికైనా ఉమ్మడి జిలాలలో 12 అసెంబ్లీ స్థానాలలో ఐదు సార్లు సర్వేలు జరిగాయి. అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన వివరాలు అన్నింటిని పార్టీ నియమించిన సర్వేల బృందాలు సేకరించి నియోజకవర్గాల వారీగా ఉన్న పరిస్థితులను క్రోడీకరించి అధిష్టానానికి పంపినట్లు తెలుస్తోంది. ఎటువంటి పొరపాట్లు జరగకుండా అభ్యర్థులను ఎంపిక చేసే దిశగా పార్టీ అడుగులు వేస్తోంది. కాగా ఆలేరు నియోజకవర్గంలో నిరంతరం గ్రామ స్థాయిలో పర్యటిస్తూ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని అధిష్టానం బీర్ల అయిలయ్య వైపే మొగ్గు చూపుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. అయితే ధరఖాస్తులలో నియోజకవర్గం నుండి రెండు పేర్లు స్క్రీనింగ్ కమిటీ పంపించగా ఇందులో ఒక్కరికి ఎంపిక చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కొంతమంది ఆశావాహులకు సీనియర్‌లు టిక్కెట్ విషయంలో మాట ఇచ్చినట్లు పార్టీ వర్గాల్లో చర్చలు నడుస్తున్నాయి. అయితే పార్టీ అధిష్టానం మాత్రం సర్వేల ఆధారంగానే టిక్కెట్ కేటాయించనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆశావాహులు తమకే అవకాశం దక్కుతుందన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు నిర్వహించిన సర్వేలు, ఇతర నివేదికల ఆధారంగా క్యాండిడేట్ల వివరాలు సేకరించిన ఆ పార్టీ అధిష్టానం పోటీ చేయడానికి ఆసక్తి ఉన్న వారి నుండి ఇటీవల ధరఖాస్తులు స్వీకరించింది. నియోజకవర్గంలో అర్జీ పెట్టుకున్న వారి వివరాలు సర్వేలు క్రీడికరించి తుది జాబితాలను రూపొందించగా అందులో నుండి బీర్ల అయిలయ్యను ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిగా నియమించినట్లు తెలస్తోంది. ప్రతి నియోజకవర్గం నుండి ముగ్గురు పేర్లు ఫైనల్ చేస్తున్నట్లు పార్టీ వర్గాలు, పలువురు నాయకులు చర్చించుకుంటున్నట్లు సమాచారం. కాగా ఆలేరు హస్తంలో అందరూ ఎమ్మెల్యే అభ్యర్థులే .. కాంగ్రెస్ మహాసముద్రం లాంటి పార్టీ అని, అందులో సీఎం క్యాండెంట్లు ఎక్కువని ప్రతిపక్షాలతో పాటు ప్రజల్లోనూ చర్చ జరగడం కామన్, కానీ ఈ సారి ఎన్నికల జాతరకు ఎమ్మెల్యేల క్యాండెంట్ల ఎంపికనే తెర లేపిందని చెప్పాలి. కాగా భువనగిరి నియోజకవర్గం బీసీలకు కేటీయిస్తే ఆలేరు నియోజకవర్గం జనరల్ కేటగిరికి కేటాయించే అంశాలను పరిశీలిస్తున్నారు. ఒకవేళ ఆలేరు నియోజకవర్గం బీసీలకు కేటాయింపులు జరిగితే భువనగిరి నియోజకవర్గం జనరల్ కేటగిరికి కేటాయించే అంశాలపై చర్చ జరుగుతున్నట్లు సమాచారం. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఎస్సీ సామాజిక వర్గాన్ని కేటాయించి అంశాలను పరిగణలోకి తీసుకునే వాతావరణం కనిపిస్తుండడంతో స్క్రీనింగ్ కమిటీకి పంపిన పేర్లలలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే విడుదల నగేష్ పేరు పంపినట్లు తెలుస్తుంది. కాగా అధిష్టానం మాత్రం బీర్ల వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనా టికెట్ నాకే వస్తుందంటూ గట్టి నమ్మకంతో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య ఏకంగా ఎన్నికల ప్రచారాన్ని గ్రామాల్లో ప్రారంభించారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేస్తూ ప్రభుత్వంపై విమర్శల అస్త్రాలను సంధిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మొదటి జాబితా ఈ నెల చివరి వారంలో విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే పలుమార్లు నిర్వహించిన సర్వేలు, ఇతర నివేదికల ఆధారంగా క్యాండిడెట్ల వివరాలు సేకరించిన ఆ పార్టీ అధిష్టానం పోటీ చేయడానికి ఆసక్తి ఉన్న వారి నుండి ఇటీవల ధరఖాస్తులు స్వీకరించింది. ఈ క్రమంలో ఆయా నియోజకవర్గాల నుండి అర్జీ పెట్టుకున్న వారి వివరాలు, సర్వేలు క్రోడికరించి తుది జాబితాలను రూపొందిస్తున్నట్లు సమాచారం. ప్రతి నియోకజవర్గం నుండి ఇద్దరి పేర్లు ఫైనల్‌గా పంపినట్లు ఆలేరు నియోజకవర్గంలో అండెం సంజీవరెడ్డి, బీర్ల ఐలయ్య పేర్లను పంపించినట్లు తెలుస్తుంది.

# ఇంటింటికి కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి

కర్నాటక తరహాలో తెలంగాణలో కూడా ప్రకటించిన గ్యారంటీ కార్డులు పార్టీని అధికారంలోకి తెస్తాయని గట్టి నమ్మకం, విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు, పార్టీ శ్రేణులు ఉన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందరిమ్మ ఇల్లు, యువవికాసం, చేయూత పథకాలకు సంబంధించి హామీలు ఇవ్వడంతో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు అమలుచేసి తీరుతామని ప్రజలకు తెలియపరుస్తున్నారు. మహాలక్ష్మి కింది మహిళలకు ప్రతి నెల 2500, ఆర్థికసహాయం, ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నారు. రైతుభరోసాలో భాగంగా  రైతులు, కౌలు రైతులకు ఏటా ఎకరాకు రూ.15 వేల పంటపెట్టుబడి సహాయం, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సహాయం, వరికి మద్దతు ధరపై అదనంగా ప్రతి క్వింటాల్‌కు రూ500 భోనస్ ఇవ్వనున్నారు. గృహజ్యోతి కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సరఫరా చేయనున్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ఇండ్లు లేని వారికి ఇండ్ల స్థలం, ఇండ్లు కట్టుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం ఉద్యమకారుల కుటుంబాలక ు 250 చదరపు గజాల స్థలం ఇల్లు నిర్మాణం చేపట్టనున్నారు. యువ వికాసంలో భాగంగా విద్యార్థులకు రూ.5 లక్షల వడ్డీరహిత విద్యాభరోసా కార్డు, కాలేజి, హాస్టల్ కోచింగ్ ఫీజులు విదేశీ చదువుల ఖర్చు, పుస్తకాలు , ల్యాప్‌ట్యాప్, పరిశోధన విద్యాపరికరాలు కొనుగోలు ఇతర విద్యాసంబంధిత చెల్లింపులు చేసుకునే సదుపాయం తో పాటు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నారు. చేయూత పథకం కింద నెలకు రూ.4 వేల చొప్పున సామాజిక ఫంచన్లు, రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా సౌకర్యం కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పార్టీ శ్రేణులు ప్రచార హోరు పెంచారు. సోమవారం సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి, నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలు తప్పనిసరిగా అమలు చేస్తామని భోరోసా ఇచ్చారు. కాంగ్రెస్‌కు ఓట్లు వేసిగెలిపించాలని కోరారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తుక్కగూడ విజయభేరి విజయవంతంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది. అధికార బిఆర్ఎస్‌పై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నట్లు కాంగ్రెస్ నాయకులకు మరోసారి అర్థమైంది. దీంతో ప్రచారం ముమ్మరం చేస్తూ గ్యారంటీ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ఒకవైపు అధికార బిఆర్ఎస్ మరో వైపు బిజెపి ఎదురుదాడి చేస్తున్నాయి. 75 ఏండ్ల కాలంలో ఎన్నో పర్యాయాలు ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే ఏమి చేయలేదని ఇప్పుడు మాంత్ర ఏమి చేస్తారని విమర్శిస్తున్నారు. అమలు కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుందని తప్ప అంతకు మించి ఏమి లేదని బిఆర్ఎస్, బిజెపి నాయకులు అంటున్నారు. అధికారంలోకి వస్తే అమలు చేస్తామా లేదా అనేది అర్థమవుతుందని నోరుంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే బిఆర్ఎస్, బిజెపి నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అంటున్నారు. ఆయా నియోజకవర్గాల్లో చేస్తున్న తప్పడు ప్రచారాలను తిప్పికొట్టాలం టున్నారు. నల్లగొండ, భువనగిరి ఎంపిలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డిలు మాత్రం అధికారంలోకి వచ్చిన మరుక్షణమే గ్యారంటీ కార్డులు అమలు జరిపి తీరుతామని కుండబద్దలు కొట్టి మరి చెబుతున్నారు. విజయభేరి విజయవంతం కావడంతో బిఆర్ఎస్, బిజెపి నాయకులకు మింగుడుపడడం లేదన్నారు. ఏవాక్కులు, చవాక్కులు పేలుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు నిద్ర పట్టడం లేదని కాంగ్రెస్ గ్యారంటీ హామలు వారి వెన్నులో వణుకు పుట్టిస్తుందన్నారు. కాంగ్రెస్‌ను విమర్శిస్తున్న బిజెపి ఒకసారి రాష్ట్రంలో ఆ పార్టీ పరిస్థితి ఏందో తెలుసుకోవాలంటున్నారు. గ్రామాల స్థాయిలో కాంగ్రెస్ క్యాడర్ బలంగాఉన్నందున గ్యారంటీ కార్డు ప్రచారం చేయడంలో మందుంటారని వారు అంటున్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం జరగని పని అని పేర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి సోనియాగాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం కారణం. తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తన లక్ష్యమని సోనియాగాంధీ ప్రకటిం చడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అగ్రనాయకులు అధికారాన్ని చేజేకక్కిం చుకునేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నారు. విజయభేరి సభకు అవాంతరా లు కల్పించేందుకు బిఆర్ఎస్, బిజెపి లు చేసిన కుట్రను సైతం ప్రచారం చేయడంతో కాంగ్రెస్ నాయకులు సఫలీకృతమయ్యారు. రైతులు స్వచ్ఛందం గా ముందుకు వచ్చి సభకు స్థలం ఇవ్వడంతో విజయవంతం చేసి బిఆర్ఎస్, బిజెపికి తమ సత్తా ఏమిటో నిరూపించామంటున్నారు. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ గ్యారంటీ కార్డు ముందుకు సాగుతుంది. ప్రజలకు పూర్తి స్థాయిలో చైతన్యపరుస్తున్నారు. నల్లగొండలో కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యుడు లాల్‌జి దేశాయ్ ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్ గ్యారంటీ కార్డు కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. గ్యారంటీ కార్డులో పేర్కొన్న ఆరు అంశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని వారు పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు.

# ఎంఈఓ సహా ముగ్గురు బదిలీ

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా చక్కటి విధులు నిర్వర్తిస్తూ ఎనలేని సేవలందించిన ఇన్చార్జి ఎంఈఓ జంగిటి కృష్ణతోపాటు మరో ఇద్దరూ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇటీవల కౌన్సిలింగ్‌లో బదిలీ అయ్యారు. మంగళవారం వారు వివారలు తెలుపుతూ ఎంఈఓగా ఎనలేని సేవలందించిన జంగిటి కృష్ణ కొంపెల్లికి, రఘునాథపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయం బాల్ రెడ్డి గూడూరుకు, రాజాపేట బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లెమాల తుక్కాపూర్‌కు బదిలీ అయ్యారు. మండలానికి వీరు చేసిన సేవలు పట్ల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. వారి సేవలు మార్గదర్శకంగా, ఆదర్శనీయంగా ఉన్నాయని కొనియాడారు.

# మాదిగలను మోసం చేస్తే బిజెపి పార్టీకి తెలంగాణలో పుట్టగతులు ఉండవు

*గుర్రంపోడ్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:*

గుర్రంపోడ్ మండలం ఎమ్మార్వో ఆఫీస్ ముందు మహాజన సోషలిస్టు పార్టీ ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ పిలుపుమేరకు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించాలని, రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది. మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు మేడి సైదులు మాదిగ అధ్యక్షతన నిర్వహించగా మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంచార్జి ఆడపు నాగార్జున మాదిగ మరియు మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోలేని యాదయ్య, మాదిగలు పాల్గొని మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో బిజెపి అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేసి మాదిగలు మాదిగ ఉపకులాల న్యాయమైన కోరికను నెరవేరుస్తామని హామీని ఇవ్వడం జరిగిందని, ప్రస్తుతం అధికారంలోకి బిజెపి వచ్చి తొమ్మిది సంవత్సరాలు దాటినా కూడా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ మాదిగలకు తీరని అన్యాయం చేస్తున్నారని,



ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉనన కాంగ్రెస్ పార్టీ జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలల్లోనే బిల్లుకుమద్దతు పలికి బిల్లును లేవనెత్తాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వెలుగు యాదయ్య ముదిరాజ్, మేడి వెంకన్న, మాదిగ, ఎస్సీ సెల్ కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు రేపాక యాదయ్య, మడ్డి యాదమ్మ, ఆవుల లక్ష్మమ్మ, ఈగల ఈదయ, ఆడపు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్ర కేబినేట్ ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయం

## -బిజెపి రాష్ట్ర నాయకురాలు, నాగార్జునసాగర్ బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే కంకణాల నివేదితరెడ్డి

*పెద్దవూర, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*

భారత దేశ మహిళల తరపున, మరీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర మహిళల తరపున నరేంద్రమోడి, కేంద్రమంత్రి వర్గానికి భారతీయ జనతా పార్ట్ కి బిజెపి రాష్ట్ర నాయకురాలు, నాగార్జునసాగర్ బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెలే ్య కంకణాల నివేదితరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కచ్చితంగా పార్లమెంట్ ఉభయ సభల్లో కూడా మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందుతుందని ఆశిస్తున్నామన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును గతంలో కూడా మొదట పార్లమెంట్‌లో ప్రవేశపెట్ ్టంది ఎన్‌డిఏ ప్రభుత్వమే. వరుసగా నాలుగుసార్లు ప్రవేశపెట్టింది బిజెపినే అన్నారు. త్వరలో బిల్లు అమలు చేసేది బిజెపి ప్రభుత్వమే అన్నారు. గత పది సంవత్సరాలుగా బిజెపి పార్ ్ట కమిటీల్లోను 33శాతం రిజర్వేషన్ అమలు చేసి తన చిత్తశుద్దిని చాటిందన్నారు. ఆర్థిక, విదేశీ వ్యవహారాల, రక్షణ లాంటి కీలకశాఖలను సైతం మహిళలకు కెటాయించింది. 12మందిని కేంద్రమంత్రులుగా, 8మందిని గౌవర్నర్‌లుగా, నలుగురు మహిళలను ముఖ్యమంత్రులను చేసిన ప్రభుత్వం బిజెపి ప్రభుత్వమన్నారు. దేశ చరిత్రలో



తొలిసారి పారమిలటరీ దళాల్లో సైతం మహిళలకు చోటు నిచ్చిన ప్రభుత్వం నరేంద్రమోడీ ప్రభుత్వంమన్నారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు పత్రాలు చింపి పారేసిన పార్టీలతో ఆంటకాగుతు, సొంత పార్టీలో ఏ ఒక్క కమిటీలో మహిళలకు స్థానం ఇవ్వని బిఆర్‌ఎస్ పార్టీ అసలు రంగు, ఎంఎల్‌సి కవిత కథ ఇప్పుడు ఉభయ సభల్లో బిల్లుకు మద్దతు ఇచ్చేటప్పుడు బయటపడుతది అన్నారు. కేవలం మహిళల ఓట్ల కోసం ఎజెండా పెట్టే ఐఎన్‌డిఐ కూటమి నిజంగా మహిళలకు సమన్యాయం పట్ల చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోయే బిల్లుకు బేషరతుగా మద్దుతు ఇవ్వాలన్నారు.

# సాగర్ నీటిని వారబంది పద్దతిలో విడుదల చేయాలి : సిపిఎం

*చిలుకూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త ;*

సాగర్ నీటిని వారబంది పద్దతిలో వెంటనే విడుదల చేసి ఎండిపోతున్న వరి పొలాలను కాపాడాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జె.నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కొండాపూరం గ్రామంలో జరిగిన మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడారు. భూగర్భ జలాలు అడుగంటి బోర్లు, బావుల కింద వేసినటువంటి వరి పొలాలు ఎండిపోయిబీటులుగా మారుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 418అడుగులు ఉన్ననీటిని విడుదల చేసి ఇప్పుడు 520 అడుగులు ఉన్న నీటిని ఎందుకు విడుదల చేయడంలేదన్నారు. మాటలకే రైతుల ప్రభుత్వ మని చెప్పుకొని అదికారంలోకి వచ్చి ఇప్పుడు రైతలని



విస్మరించిందన్నారు. నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడకపోతే ఆందోళనకార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి నాగేటి రాములు, యానాల వీరస్వామి, బుడిగం రామారావు, రాంబాబు, అంజయ్య తదితరులున్నారు.

# విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణి

*గరిడేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*




మండలంలోని రంగాపురం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అధ్యక్షతన నేరేడుచర్ల లైన్స్‌క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో రంగాపురం సర్పంచు బోయిళ్ల అర్జున్, ఎస్ ఎంసి చైర్మన్ నారాయణ, క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, సభ్యులు లక్ష్మారెడ్డి, రంగారెడ్డి, ఉపాధ్యాయులు నరసయ్య, పంచాయతీ కార్యదర్శి లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

*చిలుకూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త ;*

మండలకేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్, కాలువ ఎడ్డున ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాలలో మంగళవారం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయానే ఆలయ అర్యకులచే భుక్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాట్ చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. బస్టాండ్ సెంటర్‌లో ఉన్న శ్రీ అంజనేయ స్వామి దేవాలయ అన్నదాన కార్యక్రమానికి ఉరుకొండ శివ పది కేజిల పెరుగు అందించడం జరిగిందని నిర్వహకులు తెలిపారు.



# మట్టి వినాయకులతోనే పర్యావరణ పరిరక్షణ : ఎస్ఐ రాఘవేందర్

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*



మట్టి వినాయకులను ఏర్పాటు చేయడంతో పర్యావరణ పరిరక్షకు దోహద పడుతుందని ఎస్ఐ రాఘవేందర్ అన్నారు. సోమవారం వినాయక చవితి వేడుకల సందర్భంగా స్థానిక కస్తూరి ఫౌండేసన్ సౌజన్యంతో చేపట్టిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవ కమిటీలు, ప్రతి ఒక్కరు మట్టి వినాయ కులను ఏర్పాటు చేసే విదంగా ప్రతి ఒక్కరు సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వీరమల్ల కార్తీక్, గంగాపురం సాయి, ఏపూరి సతీష్, సిలివేరు సైదులు, బైకని నరేందర్, ఉప్పల నాగరాజు, కొత్త భాను, నవీన్, గిరి, చరణ్, రామకృష్ణ, పవన్, గణేష్ తదితరులున్నారు.

# కన్నుల పండుగగా వినాయక చవితి వేడుకలు

*చౌటుప్పల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

గణేష్ నవరాత్రి ఉత్సవాలు మంగళవారం కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో గణేష్ ప్రతిమలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. గాంధీ పార్కు, రామాలయం వద్ద, మార్కడేయ స్వామి ఆలయం వద్ద, శాంతినగర్, రత్నాగర్, హనుమాన్ నగర్, భరత్‌నగర్, శివాజీనగర్, పాటి మీది భక్తాంజనేయ స్వామి ఆలయం లో, లక్కారం, తంగడపల్లి, వలిగొండ రోడ్డులోని హెచ్ఎండిఏ వెంచర్‌తో పాటు మండల వ్యాప్తంగా ప్రత్యేక మండాలను ఏర్పాటు చేసి వినాయకులను ప్రతిష్టింపజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని గణపతి మండపాలను మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డిలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు బాబా షరీఫ్, సుల్తాన్ రాజు, తాడూరి పరమేష్, పోలోజు శ్రీధర్‌బాబు, కాంశెట్టి శైలజ భాస్కర్, బొడిగె అరుణ బాలక్రిష్ణలతో పాటు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. అదే విధంగా విద్యానగర్‌లోని రాణి రుద్రమ మహిళా కమిటీ ఆద్వర్యంలో వినాయక చవితి వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో కమిటీ అద్యక్షులు పోలోజు శ్రీలత, ఉష, పద్మ, రమ్య, ఝాన్సీ, సంధ్య, రమణ, మంగమ్మ, రాజేశ్వరీ, రజిత తదితరులున్నారు.

# పేదలకు అండగా సిఎం కేసిఆర్

*బీబీనగర్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన చిన్నగల్ల శివలక్ష్మీకి వైద్య ఖర్చుల నిమిత్తం సిఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరు అయిన రూ.30 వేలు, దర్వాజ అనితకు మంజూరు అయిన రూ.17 వేల చెక్కులను బుధవారం బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చింతల సుదర్శన్‌రెడ్డి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర భ్ంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే బిఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దేశం శ్రీకాంత్, పెంటబోయిన వేణు, పంజాల శ్రీనివాస్ గౌడ్, మర్టం లింగం, బద్దం మాధవరెడ్డి, మేకల మహేష్, కనకబోయిన శ్రీరాములు, పెంటబోయిన వెంకటేశం, కర్రవుల శ్రీనివాస్, మంద భాస్కర్, మంద సాయిలు తదితరులున్నారు.

# తెలుగుదేశం నాయకుల సంతాపం

*నడిగూడెం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

మండలంలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు కొల్లు లక్ష్మయ్య మృతి చెందడంతో తెలగుదేశం పార్టీ నాయ కులు సంతాపం ప్రకటించారు. మృతుడిపార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి తీరని లోటన్నారు. తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొల్లు వెంకటేశ్వర్‌రావు, టిడిపి నాయకులు శ్రీనివాసరావు కొల్లు శత్రుజ్ఞ, దొంతగాని శ్రీనివాస్, పల్లపు నాగేశ్వర్‌రావు, థామస్, వి.లక్ష్మినారాయణగౌడ్, గణేష్, దేవరంగుల వీరన్న, తదితరులు ఆయన మృతికి సంతాపం తెలిపారు.

## బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేయాలి

*మునగాల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:*

మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 18వ తేదీ నుంచి 22 వరకు జరిగే పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మునగాల మండల కేంద్రంలో అంబేద్కర్, జగ్గీవన్ రామ్ సెంటర్‌లో ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ మండల ఇంచార్జి లంజపల్లి శ్రీను ఆధ్వర్యంలో 8వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్సీ నియోజకవర్గ ఇంచార్జి ఏపూరి రాజుమాదిగ పాల్గొని పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగలకు ఉప కులాలకు భవిష్యత్తు ఉంటదని వారు తెలిపారు. 8వ రిలే నిరాహార దీక్షలో మునగాల



మండల కేంద్రం వారు ఎంఎస్సీ, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి లంజపల్లి శ్రీనుమాదిగ, ఎంఎస్‌పీ జిల్లా నాయకులు కొత్తపల్లి అంజయ్య, ఎంఎస్సీ ఎమ్మార్పీ ఎస్ మండల పట్టణ కుడుముల రాంబాబు, నాయకులు బాలు నాయక్, రవి, సైదులు, అమరబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రులు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

### బీఆర్ఎస్ యువ నాయకులు బుర్ర ప్రమోద్‌రెడ్డి

*అనంతగిరి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:*

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని బీవిఆర్ ఫౌండేషన్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్రా సుధారాని పుల్లారెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ యువ నాయకులు బుర్రా ప్రమోద్‌రెడ్డి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల కమిటీలకు ఉచితంగా విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో విగ్రహాల పంపిణీ



చేసినట్లు తెలిపారు. యువత ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని మానసిక ప్రశాంతతను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఫౌండేషన్ సభ్యులు, బుర్రా నరసింహారెడ్డి, గోవిందరెడ్డి, బసివిరెడ్డి, ఎంపీటీసీలు, రాంబాబు, అనూష, గణేష్, ఉత్సవ కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులకు వీడ్కోలు

*అనంతగిరి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:*



గోండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత ప్రధానోపాధ్యాయులగా పనిచేస్తున్న ఎన్ హరికిషన్ కోదాడ మండలం తొగర్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. కాగా మంగళవారం పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు సన్మానించి, కోలాట ప్రధర్శనతో గేటు ముందు వరకు పంపారు. వీడ్కోలు సమావేశంలో ఉపాధ్యాయులు కొందరు కంటతడి పెట్టడం వారి అనుబంధానికి ప్రతీకగా చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ చారి, గ్రామ పెద్దలు నెల్లూరు బాబురావు, ఉపాధ్యాయులు నాగజ్యోతి, అశోక్‌రెడ్డి, లక్ష్మీ నర్సయ్య, మండల ఉపేందర్, బాలాజీ, జానకిరామయ్య, వెంకటరత్నం, గందం రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 19:*



హాలియా మున్సిపాలిటీ 6వ వార్డు బీఅర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ కొమ్మరబోయిన చంద్రశేఖర్‌గౌడ్ తండ్రి, అనుముల మాజీ సర్పంచ్ కొమ్మరబోయిన చిన్న రాములుగౌడ్ అనారోగ్యంతో బాధపడుతుంటే మంగళవారం ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా చిన్నరాములు యోగక్షేమాలు తెలుసుకొని అరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అయన వెంట బీఅర్ఎస్ జిల్లా నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, పెద్దవూర ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, జిల్లా మున్సిపాల్ ఫోరం అధ్యక్షులు వర్ర వెంకట్‌రెడ్డి, వడ్డే సతీష్‌రెడ్డి, బండి రమేష్, రావులపాటి ఎల్లయ్య, నాగేందర్ తదితరులు ఉన్నారు.

## పేద ప్రజలకు వరంగా సిఎం సహాయ నిధి : సర్పంచు భాగ్యలక్ష్మీ శ్రీనివాస్

*బీబీనగర్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

ఆపద సమయంలో అప్పో సొప్పో చేసి ప్రాణాలను కాపాడుకుంటున్న పేద ప్రజల ఆర్థిక ఇబ్బందులను తీర్చేలా సిఎం కేసిఆర్ సమకూర్చిన ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బీబీనగర్ సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గూప్త అన్నారు. మండల కేంద్రానికి చెందిన వి.లక్ష్మీకి మంజూరు అయిన రూ.36 వేలు, ఎ.హనుమంతుకు మంజూరు అయిన రూ.35 వేలు, ఆర్.శ్యామ్‌కు రూ.30 వేలు, ఎండి.షఫీకి రూ.28 వేలు, జి.సత్తయ్యకు రూ.20 వేలు, కె.జంగయ్యకు రూ.15500ల చొప్పున మంజూరు అయిన చెక్కులను బుధవారం ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, మండల బిఆర్ఎస్ నాయకులు కాసుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు నరగోని మహేస్, గోళి సంతోష్‌రెడ్డి, పిట్టల శ్రీనివాస్, పింగల్ అన్న సేవాదళ్ అధ్యక్షులు ఎండి.మోయిన్, పొట్ట అంజి, రొడ్డ శ్రీను, ఎలుగల నరేందర్, బొర్ర వెంకటరెడ్డి, కృష్ణ, రాగీరు శ్యామ్, మహేష్, రాంపల్లి కుమార్, బింగి చంద్రశేఖర్, టంటం గణేష్ తదితరులున్నారు.

## చంద్రబాబు అరెస్టుతో మసకబారిన జగన్ ప్రతిష్ట - మండవ

*గరిడేపల్లి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేయడంతో దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్ ప్రతిష్ట మసకబారిపోయిందని టిడిపి నల్గొండ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి, హుజుర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ మండవ వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా మంగళవారం మండల కేంద్రమైన గరిడేపల్లిలో టిడిపి ఆధ్వర్యంలో రాస్తారకో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రాజకీయకక్ష సాధింపు చర్యలో భాగంగా చంద్ర బాబును అరెస్టు చేశారని ఆరోపించారు. అయినప్పటికి కడిగిన ముత్యంలా ఆయన బయటకు వస్తారని తెలిపారు. జగన్‌కు ప్రజాకోర్టులో శిక్ష ఎదుర్కొక తప్పదన్నా రు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువాళ్లంత బాబుకు మద్దతుగా నిలుస్తున్నారని తెలి పారు. చంద్రబాబుకు జగన్ క్షమాపన చెప్పి జైలు నుంచి విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు కీసరి నాగయ్యముదిరాజ్, గుండు వెంకటేశ్వర్లు, మంఠంపల్లి మండలపార్టీ అధ్యక్షులు మాలోతు నాగునాయక్, సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్, మండల అధికార ప్రతినిధి మర్రి రాములు, మైనార్టీసెల్ జిల్లా నాయకులు రంజాన్, తెలుగు యువత మండల అధ్యక్షులు ఉపేందర్ యాదవ్, వీరయ్యయాదవ్, రైతుసంఘం నాయకులు చిక్కుళ్ల సైదులు, కీసరి సైదులుతో పాటు పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా వినాయకచవితి వేడుకలు

*నడిగూడెం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో వినాయకచవితి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వినాయక ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గ్రామాల్లో విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఇండ్లల్లో కూడా ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. చేపట్టే పనులు విజయవంతంగా పూర్తి కావాలని విఘ్నేశ్వరున్ని ప్రార్థించారు. పోలీసుశాఖ అనుమతి తీసుకొని విగ్రహాలను ఏర్పాటు చేశారు. వినాయక మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖ అధికారులు నిఘా వుంచారు. భక్తులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొని భగవంతుని కృపకుపాత్రులవుతున్నారు.

## అమరుల ఆశయాసాధనకు కృషి చేయాలి

*నడిగూడెం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*



అమరుల ఆశయసాధనకు కృషి చేయాలని ప్రజాసమస్యల పరిష్కారానికి కామ్రేడ్ రణబోతు బిక్షారెడ్డి ఎంతగానో కృషి చేశారని మండల సిపిఎం కమిటీ సభ్యులు ఎస్‌కె మస్తాన్ అన్నారు. మండలంలోని కరివరాల గ్రామంలో బిక్షారెడ్డి రెండవ వర్థంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజావ్యతిరేక విధానాలపై ఆయన ఎంతగానో పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి కేసగాని భద్రయ్య, నాయకులు సతీష్‌రెడ్డి, సర్దార్, మహ్మద్, పద్మ, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు గృహలక్ష్మీ, బీసీ బందు, దళితబందు, డబల్‌బెడ్ రూమ్‌లను అందించాలి

*మునగాల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ, బీసీ బందు దళిత బందు, డబల్‌బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన పేద ప్రజలకు అందటం లేదని పీడీఎస్‌యు జిల్లా నాయకులు పుల్లూరి సింహాద్రి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సింహాద్రి మాట్లాడారు. గృహలక్ష్మీ, బీసీ బందు, దళితబందు, పథకాలను అర్హులైన వారికి మంజూరు చేయాలని సింహాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోలన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## మోసం చేసిన వ్యక్తి పై కేసు నమోదు,రిమాండ్

*చండూరు,19సెప్టెంబర్,ప్రభావార్త:*

చండూరు మున్సిపాలిటి పరిధిలోని లక్కినేని గూడెం గ్రామానికి కొందరు రైతుల వద్ద కస్తాల గ్రామానికి చెందిన కట్ట భిక్షం అనేవ్యక్తి 2016లో పత్తి కొనుగోలు చేసి ఇప్పటివరకు డబ్బులు చెల్లించకపోవడంతో లక్కినేని గూడెం గ్రామానికి చెందిన మండలి శ్రీనివాస్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.మంగళవారం నిందితుడు అయిన భిక్షంను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు చండూరుఎస్ఐ ఉప్పు సురేష్ కుమార్ తెలిపారు.భవిష్యత్తులో ఎవరైనా రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

## వినియోగదారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*



పెట్రోల్ బంక్‌లకు వచ్చే వినియోగదారులకు నాణ్యమైన ఇంధనం పెట్రోల్, డజిల్ అందించడంతో పాటు అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు ఆదేశించారు.మంగళవారం నార్కట్‌పల్లి, చెర్వుగట్టు గ్రామాలలో గల హెచ్‌పిసిఎల్, ఐఒసిఎల్, ఎస్సార్ బంక్‌లను ఆయన నల్లగొండ లీగల్ మెట్రాలజీ అధికారి రామకృష్ణ మరియు సివిల్ సప్లై స్టాఫ్‌తో కలిసి తనిఖీ చేశారు.సేల్స్ మరియు స్టాక్‌లను తనిఖ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంక్‌ల యాజమాన్యాలు వినియోగ దారులకు అందేటట్లుగా పెట్రోల్ , డిజిల్ అందుబాటులో ఉంచు కోవాలని, బంక్ ఆవరణలో టాయిలెట్స్, గాలి పంపులను కూడా సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.కార్యక్రమంలో డిటి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్‌లో విద్యార్థుల ప్రతిభ

*డిండి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

కుర్మేడులో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ దేవరకొండ డివిజన్ స్థాయి కబడ్డీ, వాలీబాల్ విభగాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. అండర్ -17 బాలికల కబడ్డీ విభాగంలో ప్రథమ బహుమతి, అండర్ -14 బాలికల విభాగంలో ద్వితీయ బహుమతి, అండర్ -14 బాలుర విభాగంలో కబడ్డీ ప్రథమ బహుమతి అండర్-17 బాలుర వాలీబాల్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించారు.ఇందులో బెస్ట్ ప్లేయర్ అవార్డ్స్ బాలికల కబడ్డీలో శ్రేష్ఠ మరియు మౌనిక, బాలుర కబడ్డీలో నిఖిల్,బాలుర వాలీబాల్ విభాగంలో ముడి భార్గవ్ పొందారు. ఈ సందర్భంగా పాఠశాల పి ఇ టి లెనిన్‌బాబును, విద్యార్థులను పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాంరెడ్డి, తిరుపతయ్య, జయరాజు, సృజన, రమాదేవి, వేణు, ప్రభావతి, ధనమ్మ,లాల్ సింగ్,రహోఫ్ అభినందించారు.

## క్షయ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*



క్షయ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నిక్షయ్ మిత్ర, వైద్య ఆరోగ్య శాఖ పని చేస్తుందని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా॥బి.అరుంధతి అన్నారు.మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "నిక్షయ్ దివస్ " సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.వైద్యాధికారి డా॥జి.రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిక్షయ్ మిత్ర ద్వారా ఎంపిక చేసిన క్షయ చికిత్స పొందు తున్న ఐదుగురు రోగులకు పోషకాహార్ కిట్లను అందజేసి మాట్లాడారు.వీరికి వరుసగా ఆరు నెలల పాటు పోషకాహారాన్ని అందించ డంతో పాటు ఔషధాలను అందజేస్తామని ఆమె తెలిపారు.కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు, సీనియర్ ట్రీట్ మెంట్ సూపరవైజర్ అజయ్ కుమార్, పర్యవేక్షకులు బి.పద్మ, సిబ్బంది లిల్లిగ్రేస్, గీతాంజలి, పి.సురేందర్, ఏ.శ్రీనయ్య, తదితరులు పాల్గొన్నారు.నిక్షయ్ విత్రగా సహకారం అందించిన డా॥బి.అరుంధతి ఆరోగ్య సిబ్బంది అభినందించారు.

# రైతు రుణమాఫీ వేగవంతం చేయాలి

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు లక్షరూపాయలు రుణమాఫీ రుణాలను బ్యాంకు అధికారులు త్వరితగతిన పూర్తిచేసి రెన్యూవల్ చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల సెంట్రల్ బ్యాంకులో రైతుల లక్ష రుణమాఫీ రెన్యూవల్ చేయడంతో బ్యాంకు అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని రైతులు ఆయన దృష్టికి తేవడంతో వ్యవసాయ అధికారి వెంకన్నతో కలిసి సెంట్రల్ బ్యాంకు అధికారులు నిలదీశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంకు పరిధిలో 3200మంది రైతులు క్రాప్‌లోన్ తీసుకోగా తెలంగాణ ప్రభుత్వం లక్షలోపు రుణాల రుణమాఫీలో భాగంగా సెంట్రల్ బ్యాంకులో 1411మంది రైతులకు రుణమాఫీ లబ్ధిపొందగా ఇప్పటివరకు కేవలం



315మంది మాత్రమే రుణమాఫీ రెన్యూవల్ చేశారని ఇందు సెంట్రల్ బ్యాంకు అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. రోజు 30మంది మాత్రమే రైతులకు రుణమాఫీ రెన్యూవల్ చేస్తున్నామని ఇలా 1411మంది ఎన్నిరోజులు సమయం పడుతుందని బ్యాంకు అధికారులను నిలదీశారు. జిల్లా కలెక్టర్ కర్ణన్ ఆదేశాలు ఈనెల 30వరకు రైతుల లక్ష రూపాయల రుణమాఫీ పూర్తిచేసి తిరిగి రైతులకు క్రాప్‌లోన్‌లు అందించాలని కలెక్టర్ సమాచారం రైతులు ఆందోళన చెందిన రైతు బ్యాంకు చుట్టు ప్రదిక్షణలు చేస్తున్నారు. ఐన సెంట్రల్ బ్యాంకు అధికారులు విన్నవించిన నిమ్మకు నీరెత్తినట్లు కూడా లేదని పైగా రైతుల రుణాలు రెన్యూవల్ త్వరగా పూర్తిచేయాలని కోరగా బ్యాంకు మేనేజర్ దీపక్‌కుమార్ తివారి, అసిస్టెంట్ మేనేజర్ ప్రేమ్‌రాజ్ ప్రశ్నించిన ప్రజా ప్రతినిధులు, పత్రికా విలేకర్లపై విరుచుకుపడ్డారు. అందులో 300మంది డిత్ రికార్డు ఉందని నిర్లక్ష్యపు సమాధారం చెబుతున్నారు. ఈవిషయంపై అధికారులు జోక్యం చేసుకుని రైతుల రుణమాఫీ వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, దామోదర్, రైతులు పాల్గొన్నారు.

## మోడీ మాటలు పచ్చి అబద్ధాలు

- కాంగ్రెస్, బిజెపిల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు
- కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ
- మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

*నల్లగొండటౌన్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

పార్లమెంట్ సాక్షిగా ప్రధాన మంత్రి మోడీ పచ్చి అబద్దాలతో నోటికొచ్చినట్లు తెలంగాణ పట్ల విషం చిమ్మారని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ధ్వజమెత్తారు. గుజరాత్‌లో రక్తపుటేరులు పారిన నాటి సంఘటనలు మోదీ ఇంకా మరువనట్లుందని విమర్శించారు. మంగళ వారం జిల్లా కేం ద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో మిరా ్యలగూడ శాసనసభ్యులు నల్లబోతు భాస్కర్‌రావుతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంతగా మాట్లాడుతున్న మోడీ 2003లో బిజెపి ప్రభుత్వం ఎందుకు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి చేసిన అన్యాయాలు, అ క్రమాలు అన్ని ఇన్ని కావు ఆంధ్ర పాలకుల ఒత్తిళ్లకు లొంగి తెలంగాణ ఇవ్వలేదని గుర్తు చేశారు. తెలంగాణ ముఖ్య మంత్రి కెసిఆర్ అలుపెరగని పోరాటం ఫలితంగానే కేంద్రం దిగి వచ్చి తెలంగాణ ఇచ్చిందని, ప్రజల ఒత్తిడి మేరకు తెలంగాణ ఏర్పాటు అయిందన్నారు.



ఇక కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టేలా హామీలిస్తుందన్నారు. తాజాగా ఆరు గ్యారంటీ హామీలు ఉత్తిత్తువేనని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఏది చేయాలన్నా ముఖ్యమంత్రి కెసిఆర్ వల్లనే సాధ్యమవుతుందని అది తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పారు. గ్యారంటీ హామీల్లో రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు మర్చిపోయారనిప్రశ్నించారు. బిజెపి పతనం మొదలైనందున మళ్లీ మహిళ రిజర్వేషన్ బిల్లు అంటూ బిజెపి హడావుడి చేస్తుందని విమర్శించారు. కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని

## సాధారణ ఎన్నికల్లో బీఎస్పీని అదరించాలి

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 19:*

వచ్చే సాధారణ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీని ప్రజలు అదరించాలని బీఎస్పీ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అదిమళ్ల వెంకటేష్ కోరారు. అక్టోబర్ 7వ తేదీన నిర్వహించే బీఎస్పీ సింహాగర్జన సభ విజయ వంతం కోసం నిర్వహించే సైకిల్ యాత్ర మంగళవారం ముగింపు సంద ర్భంగా హాలియాలోని బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులరిన్పంచారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గంలోని 6 మండలాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రకుల



పేదలలో ఉన్న ప్రజలను ఓటు చైతన్యం ద్వారా అవగాహన కల్పించి బీఎస్పీని అదరించాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యాక్షులు బత్తుల ప్రసాద్, ముదిగొండ వెంకటేశ్వర్లు, రేపాక నర్సింహా, బైరాగి విజయ, జిల్లా మధు, కొమ్ము రమేష్, కుక్కమూడి ముత్యాలు, అదిమల్ల సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా సీఎం సహాయనిధి

*చిట్యాలరూరల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:*

పేదవారికి సీఎం సహాయనిధి ఆపదలో అండగా నిలుస్తోందని పలువురు తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. చిట్యాల



మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అద్యక్షులు రెడపాక యోగానందం ఇటీవల అనారోగ్యానికి గురై ఓ ఆసుపత్రిలో చికిత్స పొందారు. సంబంధిత పత్రాలతో రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీస్‌రావు వద్ద సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ60 వేలు మంజూరు చేయించారు. ఈ మంజూరైన చెక్కును సోమవారం బాదితుని ఇంటికి వెళ్లి వారు అందజేసి మాట్లాడారు. ఆపద సమయాల్లో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు గోపగోని నర్సింహా, బొడిగె అంజయ్యగౌడ్, గోపగోని చిన్ననర్సింహా, గోపగోని లింగస్వామి, బుస్సు శ్రీనివాస్, గరిషె రామస్వామి, పెళ్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగజానన విజయం పుస్తకం ఆవిష్కరించిన : ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ,19సెప్టెంబర్,ప్రభావార్త:*

శ్రీగజానన విజయం పుస్తకం మా చేతులమీదుగా విడుదల చేయడం మా పూర్వ జన్మ సుకృతం అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్,భారత మాజి ప్రధాని పివి నరసింహారావు కుమార్తె సురభి వాణిదేవిలు అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలోని కీర్తిశేషులు సీనియర్ న్యాయవాది నెమ్మికంటి సోమన్న కుమారులు నెమ్మికంటి రమా శంకర్,నెమ్మికంటి ఉమా శంకర్,నెమ్మికంటి అంబా శంకర్‌ల ఆధ్వర్యంలో శ్రీగజానన విజయం పుస్తకం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహా,గౌరి శంకర్,నీల పాండవయ్య, పానుగంటి మల్లయ్య, పోలిశెట్టి భిక్షపతి, నీళ్ల బుచ్చయ్య,న్యాయవాది ఉమామహేశ్వర్,శేఖర్, వనం వసంత, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పోషకాహారం పై అవగాహన పెంచుకోవాలి : సిడిపిఓ నిర్మల

*తిప్పర్తి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరూ పోషకాహారంపై అవగాహన పెంచుకొని సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని సిడిపిఓ నిర్మల అన్నారు. మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉద్దేశించి వారు మాట్లాడుతూ పోషక విలువల గల ఆహార పదార్థాల గురించి వివరించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషణ విలువలు ఏఆహారం పదార్థాలలో లబిస్తాయో విద్యార్థినిలకు వివరించారు. గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం పండ్లు ఆకుకూరలు కూరగాయలు పాలు గుడ్లు మాంసం చేపటు ఎక్కువగా తీసుకోవాలని తెలియజేశారు. దాని వలన రక్తహీనత లేకుండా సుఖ ప్రాసనం జరుగుతుందని తెలియజేశారు. బరువు తక్కువ పిల్లలు పుట్టడం వలన వారికి ఎలాంటి అనారోగ్యం వచ్చిన తొందరగా కోలుకోలేరని పూర్తి అనారోగ్యానికి గురి అవుతారని తెలియజేశారు. వారికిఒక గుడ్లు 100 ఎంఎల్ పాలు బాలామృతం ప్లస్ ఇస్తున్నారని అన్నారు. పోషణ మాసం సందర్భంగా విద్యార్థినీలతో ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ప్రదీప్ బాబు,హెచ్ఎం ఆరుణశ్రీ, మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, ఉపేంద్ర, అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, పర్వీన్ సుల్తానా, జానమ్మ, మమత, జయమ్మ, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి 24గంటల కరెంటు జాడ ఏది - సిపిఐ పోకల

*గరిడేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

వ్యవసాయానికి 24గంటల కరెంటు ప్రభుత్వం చేసుకుంటున్న బోగస్ ప్రచారం తప్ప వాస్తవం కాదని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు విమర్శించా రు. మంగళవారం ఆయన గరిడేపల్లిలో విలేకరులతో మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే ఎవ్వరు ఇవ్వని విధంగా రైతులకు 24గంటల కరెంటు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవటం తప్ప వాస్తవంగా నాలుగైదు గంటలు కూడా కరెంటు వ్యవసాయానికి ఇవ్వటం లేదని ఆయన ఆరోపించారు. రాత్రిపూట కరెంటు ఇవ్వటం లేదని, పగలు ఇచ్చే కరెంటులో కూడా ప్రతి గంటకో, రెండుగంటలకో ఎల్సిలు, బ్రేక్డౌన్ల పేరుతో కట్ చేస్తున్నారని తెలిపారు. కరెంటు ఎక్కువసార్లు కట్ అవుతుండటంతో తడిసిన వరిమడి మళ్లి తడుస్తు వ్యవసాయం ముందుకు వెళ్లటంలేదన్నారు.అప్రకటిత విద్యుత్ కోతలతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. లోఓల్టేజి కారణంగా మోటర్లు, స్టార్టర్లు కాలిపోయి రైతులు నష్టపోతున్నారని



తెలిపారు. ప్రభుత్వం 24గంటల కరెంటును ఇస్తున్నామని ప్రచారం చేసు కుంటున్నారని, అధికారులు మాత్రం సక్రమంగా కరెంటు ఇవ్వకపోవడం వెనుక మతలబు ఏమిటో అర్ధంకావటంలేదన్నారు. కరెంటు సక్రమంగా రాకపోవడంతో మోటర్లు నడవక వేసిన వరిపంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో అనేకచోట్ల కరెంటు కోసం రైతులు రోడ్ల మీదకు వచ్చి రాస్తారోకోలు చేయటం ప్రభు త్వానికి సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి 24గంటల కరెంటు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేసిన మహిళలు

*ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:*



చట్టసభలో 33శాతం మహిళలకు రిజర్వేషన్లు కెబినెట్ ఆమోదించడం ద్వారా మహిళా అభ్యుదయానికి బిజెపి పార్టీ కట్టుబడి ఉందో మరొకసారి నిరూపితమైందని బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంతరెడ్డిశ్రీదేవి అన్నారు. భారతీయ సంస్కృతికి అనుగునంగా మహిళలను ఎంతో గౌరవిస్తూ ప్రతి అడుగులో మహిళల పట్ల పక్షపాతం నిరూపించుకున్నపార్టీ బిజెపి పార్టీ అని మరియు భారతమాత ముద్దుబిడ్డ ప్రధాని నరేంద్రమోడీ అని చెప్పారు. ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్,బేటిబచావో బేటి పడావో, సుకన్య సమృద్ధి యోజన, ట్రిపుల్తలాక్ రద్దు కెబినెట్లో 13 మంది మహిళా మంత్రుల నియామకం వంటి చర్యలతో ప్రధాని నరేంద్రమోడీ మహిళలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ముఖ్యంగా నల్లగొండ మహిళల తరపున నరేంద్రమోడీచిత్రపటానికి మహిళలు బిజెపినాయకులు కార్యకర్తలు పాలాభిషేకంచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్మంతరెడ్డి శ్రీదేవి, గార్లపాటి జితేంద్రకుమార్, వర్షిత్రెడ్డి, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు నేవార్సు నీరజ, మోర్చా ప్రధాన కార్యదర్శి రావిళ్ళ కాశమ్మ, పట్టణ ఉపాధ్యక్షురాలు హైమవతి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్స్, ఆయాల సమ్మె కారణంగా జిల్లాలో అంగన్ వాడీకేంద్రాల నిర్వహణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

*ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:*



రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ అంగన్వాడీ ఆయాలు తమ డిమాండ్స్ను పరిష్కరించాల్సిందిగా సమ్మె చేస్తున్న సందర్భంగా జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖఅధికారి జిల్లా పంచాయితీ అధికారి డిస్టిక్ మెడికల్అండ్ హెల్త్ ఆఫీసర్,పిడి మెప్మా శాఖల అధికారులను సమన్వయం చేసుకోవడం ద్వారా సమ్మె చేస్తూ మూతబడిన 994 అంగన్వాడీ కేంద్రాలను గ్రామాలలో పంచాయతీ సెక్రటరీ ద్వారా, పట్టణాలలో రిసోర్స్ పర్సన్స్ ద్వారా కేంద్రాలు స్వాధీనంచేసుకొని వివోఏ/ఆశాలకు/ఆర్పీలతోకేంద్రంలో సేవలు అందించుటకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయడం అయినది. అందులో భాగంగా గర్భిణీ బాలింతలు పిల్లలకు పౌష్టికాహారాన్ని 15రోజులకు సరిపడా టెక్ హోమ్ రేషన్గా అందించడం జరుగుతుంది. అదేవిధంగా పూర్వ ప్రాథమిక విద్య మూడు నుండి ఐదు సంవత్సరము లోపు పిల్లలకు అందించుటకు టీసాట్ లింక్ తల్లిదండ్రులకు షేర్ చేయడం ద్వారా అందించబడుతోంది.

# క్రికెట్ క్రీడాకారుడికి ఆర్థిక సహాయం అందజేత

*బీబీనగర్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు గట్టిరెడ్డి నరేష్కు అనారోగ్యంకు గురి కావడంతో బుధవారం బిఆర్ఎస్ నాయకులు వాకిటి చంద్రశేఖర్రెడ్డి అతడిని పరమార్శించి వైద్య ఖర్చుల నిమిత్తం సమకూర్చిన రూ.లక్షను అందజేసి బరోసా కల్పించారు. భవిష్యత్తులో సైతం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కడెం కిరణ్కుమార్, జగిని అంజి, దూసరి మహేష్, చక్రవర్తి, రమేష్, వినోద్, ప్రవీణ్, అభి, ఉదయ్, హరీష్, క్రికెట్ క్రీడాకారులు తదితరులున్నారు.






# స్వచ్ఛత హై సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

*గుర్రంపోడ్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:*




ఎంపిడివో సుధాకర్ గుర్రంపోడ్ మండలంలో జరిగే స్వచ్ఛత హై సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపిడిఓ సుధాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని గుర్రంపోడ్, కొప్పోలు గ్రామాలలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ యువత, విద్యార్థులు పాల్గొని తడిచెత్త, పొడిచెత్త వేరు చేయడం మరియు ప్లాస్టిక్ వలన హానికరం అని అందరికీ తెలియజేసే లాగా అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులచేత స్వచ్ఛ ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి దుర్గాప్రసాద్, సర్పంచులు తిరుగుడు జ్యోతి లింగారెడ్డి, షేక్ మసరత్ సయ్యద్మియా, ఉపసర్పంచ్ పగిళ్ళ లాలయ్య, కొప్పోలు హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు నోముల యాదగిరి, కార్యదర్శులు సతీష్, నాగరాజు, ఐతగోని వెంకటేశం స్కూల్టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాగర్ కొత్త బ్రిడ్జి వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో చెన్నయ్య

*నాగార్జునసాగర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ కొత్త బ్రిడ్జి వద్ద వినాయక నిమజ్జనం ఏర్పాట్లను మిర్యాలగూడ ఆర్డీవో చెన్నయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చే వినాయక విగ్రహాలను కృష్ణా నదిలో నిమజ్జనం చేయుటకు క్రేన్లను, గజ ఈతగాళ్ళను, ఇతర సిబ్బందిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆయన వెంట మిర్యాలగూడ డిఎస్పి వెంకటగిరి, పెద్దవూర ఎమ్మార్వో సరోజ పావని, మున్సిపల్ కమీషనర్ వీరారెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్రెడ్డి, ఎస్ఐ సంతప్ తదితరులు ఉన్నారు.

# రైతాంగానికి నిరంతరం విద్యుత్ సరపరా చేయాలి

**చిలుకూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త** ; విద్యుత్ సబ్స్టేషన్ పరిదిలో రైతాంగానికి నిరంతరం విద్యుత్ సరపరా చేయాలని తెలుగురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరావు పెర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా విలేకర్లతో మాట్లాడుతూ24 గంటలు కరెంట్ సరపరా చేస్తామన్న ప్రభుత్వ వాగ్దాన్నాన్ని నమ్మి సాగు చేసుకున్న రైతాంగాని ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. రైతాంగానికి నిరంతరం విద్యుత్ సరపరా చేయకపోతే రైతులకు ఆత్మహత్యలే చరణ్యమౌతయని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు.

# గణేష్ నవరాత్రోత్సవాలను సంతోషంగా జరుపుకోవాలి: కంచర్ల





*చిట్యాలరూరల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

గణేష్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని చిట్యాల మండలం ఉరుగడ్డ గ్రామంలోని ఆదర్శ యువజన సంఘం, ఎవర్ గ్రీన్ యువజన సంఘం, ముత్యాలమ్మ కాలనీలో ఆకాలనీవాసుల ఆద్వర్యంలో వినాయకులను ఏర్పాటు చేశారు. ఆయా మండపాల్లో కొలువుదీరిన వినాయకులను నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ఆయన సోదరుడు బీఆర్ఎస్ నాయకులు కంచర్ల కృష్ణారెడ్డితో కలిసి సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకుడికి భక్తి శ్రద్దలతో పూజలు చేస్తే వారికి విఘ్నాలను తొలగిస్తామని అన్నారు. ప్రజలు అందరూ సంతోషంగా గణేష్ నవరాత్రులను జరుపుకోవాలని మండల నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి



కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ పెద్దబోయిన సత్తయ్యయాదవ్, ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్యగౌడ్, మాజీ సర్పంచ్ సుంకరి యాదగిరిగౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఉయ్యాల నాగరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికుల పెండింగ్ ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

*చిట్యాల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:*



రాష్ట్రంలో గీతకార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా తక్షణమే చెల్లించాలని గీత పని వారల రాష్ట్ర నాయకులు వీరస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం నాడు గీత పనివార్ల సంఘం సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో కళ్ళు గీతాకార్మికులకు మెడికల్ సర్టిఫికేట్ వంకతో గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంతో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. గ్రామాలలో ప్రభుత్వం విచ్చలవిడిగా బెల్ట్‌షాపులను ప్రోత్సహిస్తూ ప్రజలను తాగుబోతులుగా మారుస్తుందని విమర్శించారు. తక్షణమే గ్రామాలలో బెల్ట్ షాపులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. అర్హులైన గీత కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని కోరారు. ప్రతిజిల్లాలో నీరా ప్రాజెక్టును అభివృద్ధి పరచాలన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు మాట్లాడుతూ చిట్యాల మండలాన్ని సర్కిల్ పరిధి నుండి నల్లగొండ ఎక్సైజ్ పరిధికి ప్రభుత్వాన్ని కోరారు. హరితహారంలో భాగంగా ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత, ఖర్జూర చెట్లను పెంచాలని అన్నారు. ప్రతిగీతా కార్మికునికి ద్విచక్ర వాహనాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మేకల బిక్షం, కోనూరు మారయ్య పాల్గొన్నారు.

# విఘ్నాలు తొలగించి... జయములివ్వు గణేశా...

**.వాడవాడలా కొలువుదీరిన గణనాథులు**

**.మండపాల వద్ద నెలకొన్న సందడి**

**.భక్తి ప్రపత్తులతో తొలిపూజలందుకున్న లంబోదరులు**

**. వెల్లివిరిసిన భక్తిపారవశ్యం**



*చిట్యాలరూరల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

వాడవాడలా గణనాథుల సందడి నెలకొంది. చిట్యాల మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్దలతో వైభవంగా నిర్వహించుకున్నారు. ప్రత్యేక మండపాల్లో వినాయక విగ్రహాలను శాస్త్రోకంగా ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. గజవాహనుడైన గణపతి, పార్వతి పరమేశ్వరుడు, లక్ష్మీసహిత బహుముఖ గణపతి, శక్తిస్వరూపుడిగా, త్రిశూలం, ఖడ్గదారిగా, శేష పడగలతో, సింహాదీశుడిగా, హరిత ఏక దంతుడిగా, సరస్వతి, లక్ష్మీదేవి సమేతుడిగా అనేక రూపాల్లో వినాయకులు మండపాల్లో దర్శనమిచ్చారు. చిన్నారులు, భక్తులు, నృత్యాలు చేస్తూ గణేశుడికి జై కొడుతూ వాహనాల్లో విగ్రహాలను మండపాలకు తరలించారు. మేళ తాళాలు, వేద మంత్రోచ్చారణలు, భజనలు, కీర్తనల నడుమ గణనాథులు మండపాల్లో కొలువు తీశారు. ఈ ఏడాది వాడవాడలా అధిక సంఖ్యలో బారీ విగ్రమాలను ప్రతిష్టించారు. పర్యవరణాన్ని పరిరక్షించేందుకు, కాలుష్య నియంత్రణకు ఈసారి స్వచ్చంద సంస్థలు, పరిశ్రమ యజమాన్యాలు మట్టి విగ్రహాలను పంపిణీ చేశాయి. అనేక మండపాల్లో మట్టి విగ్రహాలు దర్శన మిచ్చాయి.

**ఏపూర్ గ్రామంలో.** .వినాయక చవితిని పురస్కరించుకొని చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని వినాయకుని ఆలయంలో చవితి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయంలోని అతి పురాతన గణనాథుడి రాతి విగ్రహాన్ని సర్వాంగ సుందరంగ అలకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామసర్పంచ్ పాలెం మాధవి మల్లేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ గడకారి సైదులు, పాలకవర్గం సబ్యులు, నాయకులు సుర్వి లింగస్వామి, పాలెం బాలమణి, తాటి మానస బాలకృష్ణ, మన్నె లింగస్వామి, కోఆప్షన్ సబ్యులు తాటి సోమలింగం లావణ్య, దేవతల శివ తదితరులు పాల్గొన్నారు.

**ఉరుమడ్లలో డ్రైఫ్రూట్స్‌తో వినాయకుడికి అలంకరణ...**చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో వినాయకుడి విగ్రహాన్ని పురోహితులు కృష్ణమాచార్యులు వినాయక చవితి సందర్భంగా డ్రైఫ్రూట్స్‌లతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

**వట్టిమర్తిలో మేడి హరికృష్ణ దంపతుల పూజలు...**

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని ఒకటో వార్డు ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ, జ్యోతి దంపతులు తొలిపూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, నాయకులు నర్రా మోహన్‌రెడ్డి, సిరిపంగి గోపాల్, బెల్లి సైదులుయాదవ్, తిరుమలేష్, మేడి రాజు, ప్రమోద్‌కుమార్, విజయ్‌కుమార్, ప్రవీన్‌కుమార్, బాలాజీ, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్‌కోసం తలపెట్టిన నాంపల్లి బంద్ విజయవంతం

*నాంపల్లి,19సెప్టెంబర్,ప్రభావార్త:*



అఖిల పక్ష పార్టీలు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధనకోసం చేస్తున్న నిరవధిక దీక్షలలో భాగంగా మంగళవారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా జరిగింది. అన్ని అర్హతలు కలిగి ఉన్న పూర్వ తాలుకా కేంద్రమైన నాంపల్లి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని, చండూరు డివిజన్‌లో కలపవద్దని, లేదా దేవరకొండలోనే కొనసాగించాలని గత వారం రోజులగా అఖిల పక్ష పార్టీలు,ప్రజా సంఘాల, రెవెన్యూ సాధన సమితి సభ్యులు నిరవధిక నిరాహార దీక్షలుచేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం నాంపల్లి బంద్ నిర్వహించారు. పేద విద్యార్థుల కోసం డిగ్రీ కళాశాల, మారుప్రాంతాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పిస్తూ బస్ డిపో ఏర్పాటు చేయాలని రెవెన్యూడివిజన్ సాధన సమితి సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, బిజెపి మండల అధ్యక్షుడు పూల వెంకటయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఊరుపక్క వెంకటయ్య, స్వయం సేవా గ్రామీణ అభివృద్ధి స్వచంధ సేవా సంస్థ చైర్మన్ గాలెంక వినోద్‌కుమార్, తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ,జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గాలెంక గురుపాదం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ,బిజెవైఎం ,టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,ఎమ్మార్పిఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి

*కేతేపల్లి, సెప్టెంబర్19, ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి చెందిన విషయం వెలుగులోకి వచ్చింది. మృతురాలు వీరబోయిన బక్కమ్మ భర్త యలమంచి వయస్సు 44 సంవత్సరాలు కులం యాదవ, వృత్తి వ్యవసాయం, కేతేపల్లి గ్రామానికి చెందింది. సోమవారం రోజున రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో టేకుమట్ల నుండి కేతేపల్లికి ఆటోలో వచ్చి ఆటో దిగి ఎన్‌హెచ్ నెం. 65 రోడ్డు దాటుతుండగా అదే సమయంలో ఏపి16 ఎఫ్ఈ 2217 నెంబరు గల కారు డ్రైవర్ అయిన కూడిపుడి సామెల్ తనకారును అతివేగంగా నడుపుతూ హైద్రాబాద్ వైపు వెళ్ళుచు బక్కమ్మకు టక్కరు ఇవ్వగా తలపై మరియు ఇతర చోట్ల గాయలు అయి అక్కడికక్కడే మృతి చెందింది మృతుడి కొడుకు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గణనాధుని దర్శించుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 19:*



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హాలియా మున్సిపాలిటీ 11వ వార్డు వీరయ్య నగర్‌లో ఏర్పాటు చేసిన గణనాదుడిని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా గణనాధునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ కోటిరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, మున్సిపాల్ ఫోరం జిల్లా అధ్యక్షులు వర్ర వెంకటొండ్డి, అన్నెపాక శ్రీనివాస్, చెరుపల్లి ముత్యాలు, రామునాయక్, రావిళ్ల చెన్నయ్య, ముజ్జా శ్రీహరి, కాలే మస్తాన్‌రావు, కోటపాటి మధుబాబు, జంపాల దుర్గారావు, శ్రీనివాస్‌చౌదరి, సైదులు, వడ్డే సతీష్‌రెడ్డి, గోపిశెట్టి నర్సింహా, గంగాభవాని, రోజారెడ్డి, తిరుమలరావు, బండి రమేష్, సురుగు నారాయణ, చిన్నా, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా మహిళ మృతి

**చిట్యాల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** అనుమానస్పదంగా మహిళా మృతి చెందిన సంఘటన చిట్యాల మున్సిపల్‌లో చోటు చేసుకుంది. మండలంలోని బోయగుబ్బ గ్రామానికి చెందిన స్వాతి తన భర్తతో చిట్యాల పట్టణంలో నివసిస్తుంది. మంగళవారం మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో స్వాతి ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## తుక్కుగూడ సభలో కాంగ్రెస్ హామీలపై స్పందించిన మంత్రి జగదీష్ రెడ్డి



**సూర్యాపేట, సెప్టెంబర్19(ప్రభాతవార్త) :** మంత్రి కామెంట్స్ కాంగ్రెస్ హామీలు బోగస్ ప్రజలను మోసగించడం కాంగ్రెస్ అలవాటు. కాంగ్రెస్ చరిత్ర ఎప్పుడూ ప్రజల వైపు లేదు, ఇచ్చిన హామీలు నెరవేర్చిన చరిత్ర కాంగ్రెస్ కు లేదు , దేశంలో ఆకలి దారిద్ర్యాలకు కారణం కాంగ్రెస్ పార్టీ అబద్ధాపు హామీలు ఇచ్చే అలవాటు లేని నేత కేసీఆర్ అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు ఇచ్చిన హామీలు భఫూన్, బుడ్డర్ ఖాన్ లను తలపించేలా ఉన్నయి. ఒక్కటి అంటే ఒక్కటి కూడా అమలు చేయగలిగినవి లేవు కాంగ్రెస్ వాళ్ళు ఏలుతున్న ఏ ఒక్క రాష్ట్రం లో కూడా నిన్న ప్రకటించిన పథకాలు లేవు . అబద్దాలు చెప్పి ప్రజలను మోసగించాలని చూస్తుంది. కాంగ్రెస్ చైతన్యవంతులైన తెలంగాణ ప్రజల ముందు కాంగ్రెస్ పాచికలు పారవు, కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ కు శ్రీరామ రక్ష.

## సైబర్ నేరాలపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ ఏడుకొండలు

**నడిగూడెం, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త) :** స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం షీటీమ్స్ సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పి రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ ఏడుకొండలు మాట్లాడుతూ సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. పలు సూచనలు ఇచ్చారు. మహిళలు, విద్యార్థినిల భద్రత తదితర అంశాలపై పోలీసు కళాబృందంచే అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పాటలు పాడుతూ చైతన్యపర్చారు. 100 డయల్ , సోషల్‌మీడియా, ఓటిపి ఫ్రాడ్స్ భరోసా సెంటర్స్, టోల్‌ఫ్రీ నెం.1930, సెల్ ఫోన్ వాడకంతో కలిగే అనర్థాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీటీమ్ ఇన్‌చార్జ్ ఎఎస్ఐ పాండునాయక్, కానిస్టేబుల్ సాయిజ్యోతి, స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, ఎఎస్ఐ జగన్‌మోహన్, హెడ్‌కానిస్టేబుల్ లావణ్య, సిబ్బంది సక్రు,ఎల్లయ్య, గోపయ్య, చారి, కృష్ణ, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళా వైద్య చికిత్సలు చేయించుకోవాలి



డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో యశోద

**వలిగొండ, (ప్రభాతవార్త) :** వలిగొండ పట్టణ పరిసర ప్రాంత మహిళలు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళ ఆరోగ్య క్లీనిక్‌కు వచ్చి వైద్యచికిత్సలు చేయించుకోవాలని డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డా.యశోద అన్నారు. మంగళవారం నిర్వహించిన మహిలా ఆరోగ్య క్లీనిక్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళల కోసం ఉచిత వైద్యంత ఓపాటు మందులను కూడా ఉచితంగా అందిస్తున్నందున ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.జ్యోతి,డా.వసంత,డా.జుబేరియా,డా.తేజస్విని,వెంకటేశ్వర్లు, సువర్ణకుమారి,సుహాసిని,వైద్యసిబ్బంది,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు కేసిఆర్ పాలన శ్రీరామ రక్ష : ఎమ్మెల్యే కూసుకుంట్ల



**చౌటుప్పల్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త) :** దేశ వ్యాప్తంగా సిఎం కేసిఆర్‌కు వస్తున్న ఆదరణను చూసి రాజకీయంగా ఎదుర్కోలేకనే ప్రధాని మోదీ తెలంగాణపై విషం చిమ్ముతున్నాడని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో 10 ఏళ్ల నుంచి సాగుతున్న అనేక సంక్షేమ పథకాలకు రాష్ట్ర దేశ ప్రజలు ఆకర్శితులౌతున్నారన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఒక పండుగ వాతావరణంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసుకుంటున్నామన్నారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క నాడు కూడా రక్తపు చుక్కలు కారలేదని, మత కల్లోలాలు చోటు చేసుకోలేదన్నారు. రాష్ట్ర సాధనే అహింసా మార్గంలో కొట్లాడి సాధించుకున్నామని, అదే మార్గంలో అభివృద్ధిలో ఏ రాష్ట్రంలో అమలు కాని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధిలో దూసుకెళ్తున్నామన్నారు. రాష్ట్రంలో కేసిఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నేడు దేశ ప్రజలు కోరుకుంటున్నారని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రజలు బిజెపి ప్రభుత్వాలపై తిరుగుబాటు చూపుతున్నారన్నారు. తెలంగాణ విభజన హామీలను అమలు చేయకుండా తెలంగాణపై విషం చిమ్ముతూ ప్రధాని ఏడు మండలాలను, ఒక పవర్ ప్రాజెక్టును ఆంధ్రాలో కలిపి ఈ ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీశారన్నారు. తెలంగాణ అభివృద్ధిని చూసి రాజకీయంగా కేసిఆర్‌ను ఎదుర్కోలేక, విభజన హామీలు, నదీ జలాలను పరిష్కరిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని, అభివృద్ధి చెందకుండా అడ్డుకునేందుకే నదీ జలాల వాటాలను తేల్చడం లేదన్నారు. ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా కల్పించలేదన్నారు. రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందించడం సిఎం కేసిఆర్ పాలనకు నిదర్శనమన్నారు. రాష్ట్రానికి నీతిఆయోగ్ నిధులు రావడం లేదన్నారు. కేంద్రం నిధులు ఇచ్చినా.. ఇవ్వకున్నా సిఎం కేసిఆర్ దూర దృష్టితో ఆర్థిక సంపదను సృష్టించుకుని రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాడన్నారు. మునుగోడు ఉప ఎన్నికల తర్వాత నియోజకవర్గ వ్యాప్తంగా నేటి వరకు రూ.580 కోట్లతో అభివృద్ధిలో దూసుకెళ్తున్నామన్నారు. రాష్ట్రంలో తలసరి ఆదాయం పెరిగిందని, నాటి నుంచి నేటి వరకు విద్యుత్ వినియోగం పెరిగిందన్నారు. విద్యుత్ వినియోగం పెరుగడం రాష్ట్ర అభివృద్ధికి చిహ్నం అన్నారు. రాష్ట్రాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితేనే దేశ పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. తెలంగాణ ప్రాంత ప్రజలు చైతన్యవంతులన్నారు. మోదీ ప్రభుత్వం రానున్న రోజుల్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. సిఎం కేసిఆర్ పాలన రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని, రానున్న ఎన్నికల్లో సిఎంగా కేసిఆర్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. మునుగోడులో సైతం కేసిఆర్ ప్రకటించిన అభ్యర్థి భారీ విజయం సాధించడం ఖాయమన్నారు. మరోసారి అవకాశం కల్పించి ఈ ప్రాంత అభివృద్ధిని మరింత చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మండల పార్టీ, పట్టణ పార్టీల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి తదితరులున్నారు.

## మహిళలు ఆరోగ్య మహిళా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి



**యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త) :** ఆరోగ్య మహిళా కేంద్రాలలో ప్రతి మంగళవారం నిర్వహించే వైద్యపరీక్షలను మహిళలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి కోరారు. మంగళవారం ఆయన యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కేంద్రాన్ని సందర్శించి పరీక్షలు నిర్వహిస్తున్న తీరును, ఇప్పటి వరకు జరిపిన పరీక్షల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరీక్షల కోసం వచ్చిన మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళా కేంద్రాల ఏర్పాటుతో మహిళల సంపూరన ఆరోగ్యం కోసం చేపట్టిన పరీక్షలను, చికిత్సలను వివరించారు. ఇప్పటి వరకు గుండాల, బి.బి.నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రతి మంగళవారం పరీక్షలు నిర్వహించబడేవని, గత వారం నుండి జిల్లాలో మరో 4 మహిళా ఆరోగ్య కేంద్రాలు యాదగిరిగుట్ట, వలిగొండ, నారాయణపూర్, పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసమే మహిళా ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మహిళా సిబ్బంది, ఆశా సిబ్బందితో ఇంటింటా తిరిగి మహిళలను ఆరోగ్య పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు సంబంధించిన అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు, గర్భ సంబంధమైన క్యాన్సర్ సంబంధమైన ఆరోగ్య పరీక్షలు, స్క్రీనింగ్ పరీక్షలు చేయడం జరుగుతుందని, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న పరీక్షలకు సంబంధించి అక్కడే చేస్తారని, అక్కడ లేని పరీక్షలు జిల్లా కేంద్ర ఆసుపత్రిలోని టీ.హాబ్ తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్‌కు శాంపిల్స్ పంపించడం జరుగుతుందని, క్యాన్సర్ సంబంధించిన పరీక్షలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని, దీర్ఘకాలిక వ్యాధులు, బీపీ, షుగర్, సూక్ష్మ పోషకాహార లోపాలపై ఐరన్, కాల్షియం, ఖనిజ లవణాల ఆహార లోపాలపై పరీక్షలు, చికిత్స అందిస్తారని, అలాగే క్యాన్సర్ సంబంధించి ఆరోగ్య కేంద్రాలలో స్క్రీనింగ్ చేస్తారని, నిర్ధారణకు టీ హబ్‌కు పంపించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు సంబంధించిన అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నందున మహిళలు ఆరోగ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.పాపారావు, డా.వినోద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.వంశీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## అధికారులు ఉద్యోగులు ఓటర్ అవగాహన ర్యాలీ

**సూర్యాపేట, సెప్టెంబర్19(ప్రభాతవార్త) :** ఓటరు అవగాహన ర్యాలీని ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్ ప్రియాంక ,జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ వెంకట్ రెడ్డి సంయుక్తంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ముందుగా ఓటర్ అవగాహనర్యాలీ, వాహన బ్యానర్ పై నేను తప్పక ఓటు వేస్తాను. అని సంతకాల సేకరణ చేశారు. దీనిలో ముందుగా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంతకం చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకట్ రెడ్డి ,సిపిఒ వెంకటేశ్వర్లు, ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ మాధవరెడ్డి, డిఎఫ్ఒ సతీష్ కుమార్ ,అగ్రికల్చరల్ ఆఫీసర్ రామారావు నాయక్, హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీధర్ ,అధికారులు సంతకాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ నుండి ర్యాలీ ప్లే కార్డ్స్ పట్టుకొని నినాదాలు చేస్తూ ర్యాలీ మొదలు కాగా కొత్త కలెక్టరేట్ మీదుగా ఖమ్మం క్రాస్ రోడ్డు నుండి కొత్త బస్టాండ్ మీదుగా శంకర్ విలాస్ ద్వారా జూనియర్ కాలేజ్ ముందు నుండి మెడికల్ కాలేజీ వరకు మోటార్ బైక్ ,ఫోర్ వీలర్స్ ర్యాలీ సాగింది, అనంతరం మెడికల్ కాలేజ్ వద్ద స్వీప్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ర్యాలీ ఉద్దేశించి అదనపు కలెక్టర్లు మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని ,అలాగే జరగబోవు ఎన్నికలలో అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ,ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా ఓటు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, సూర్యాపేట ఆర్డిఒ వీర బ్రహ్మచారి ,తాసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, చివ్వేంల తాసిల్దార్ ఏ రంగారావు , ఇండస్ట్రియల్ అధికారి తిరుపతయ్య, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# పని విభాగాల నిర్వహణపై డిజిపి సమీక్ష

### ఉత్తమంగా పనిచేస్తున్న జిల్లా పోలీసుశాఖ

**ప్రభాతవార్త సూర్యాపేట :** రాష్ట్ర డిజిపి అంజనీకుమార్, జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్ష సమావేశంలో భాగంగా మంగళవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కేసుల నమోదు, దర్యాప్తు పెండింగ్ కేసులు, సైబర్ నేరాలు, ఎన్నికల సన్నాహాలు, నేషనల్ లోక్ అదాలత్ నిర్వహణ, కమ్యూనిటీ కార్యక్రమాలు పోలీసు పని విభాగాల నిర్వహణ తదితర అంశాలను డిజిపి సమీక్షించారు. ప్రజలకు ఉత్తమ సేవలందిస్తూ రాష్ట్ర పోలీసుశాఖలో నిర్వహిస్తున్న పోలీసు పనివిభాగాల్లో ప్రతి నెల ప్రతిభను కొనసాగిస్తూ తొమ్మిది విభాగాల్లో రాష్ట్రంలో సూర్యాపేట జిల్లా గ్రీన్ జోన్‌లో కొనసాగుతుందని డిజిపి అంజనీకుమార్ అభినందించారు. జిల్లాలో సెక్షన్ ఇన్‌చార్జ్ కోర్టు డ్యూటీ సమన్స్ వారెంట్స్, స్టేషన్ హౌజ్ ఆఫీసర్, సైబర్ క్రైం, కమ్యూనిటీ పోలీసింగ్, ట్రైనింగ్, కెపాసిటీ బిల్డింగ్, ట్రాఫిక్, తొమ్మిది పని విభాగాల నిర్వహణలో జిల్లా పోలీసు శాఖ ఉత్తమంగా పని చేస్తునందన్నారు. ఎస్‌పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ముందస్తు ప్రణాళికతో పని చేస్తున్నట్లు డిజిపికి వివరించారు. అన్ని పని విభాగాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిచేలా మరింత ప్రణాళికతో ముందుకు సాగుతామన్నారు. స్టేషన్లలో కేసులు, దస్త్రాలు పెండింగ్‌లో లేకుండా పని



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా పోలీసు అధికారులు

చేస్తున్నట్లు పేర్కొన్నారు. సిబ్బంది ఎప్పటికప్పుడు శిక్షణ పొందుతూ పారదర్శకమైన సేవలు అందిస్తున్నట్లు ఎస్‌పి తెలిపారు. ఉత్తమ సేవలు అందించడంలో సిబ్బంది పనితీరే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి నాగేశ్వర్‌రావు, కోదాడ డిఎస్‌పి ప్రకాష్, సైబర్ క్రైం డిఎస్‌పి శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచి ఇన్స్‌పెక్టర్ రాజేష్, ఎలక్షన్ సెల్ ఇన్స్‌పెక్టర్ మహేష్, సిఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసిన మంజుల



**వలిగొండ, ప్రభాతవార్త :** చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్‌లు కల్పించే బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడంతో ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ గడ్డ మీద చేసిన ఉద్యమ ఫలితంగానే భారత రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ దిగువ సభలో ప్రవేశపెట్టినందుకు మండలంలోని కెర్చిపల్లి గ్రామం సర్పంచ్ మద్దెల మంజుల మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు.

## నల్లగొండ జిల్లాలో ఘోర ప్రమాదం

– గుర్తు తెలియని వాహనం ఢీ కొని వాకింగ్ దంపతులు మృతి

– పానగల్లులో విషాదఛాయలు



**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :** నల్లగొండ జిల్లా కేంద్రంలో ఘోర ప్రమాదం జరిగింది. పానగల్ ఉదయ సముద్రం ప్రాజెక్ట్ దిగువన మంగళవారం తెల్లవారుజామున చందనపల్లి రోడ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. వివరాల్లోకి వెళితే నల్లగొండ పట్టణంలోని పానగల్లుకు చెందిన ఓర్సు విష్ణు(34), ఓర్సు స్వప న్(29) దంపతులు ఇద్దరు ప్రతిరోజులాగానే మంగళవారం తెల్లవారుజామున ఉదయసముద్రం దిగువన చందనపల్లి రోడ్డువైపు వాకింగ్ వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు విష్ణు నాగార్జున డిగ్రీ కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చరర్‌గా పని చేస్తున్నాడు. మృతులకు ఇద్దరు పిల్లలున్నారు. ఈ విషయం తెలుసుకున్న టు టౌన్ ఎస్ఐ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వాకింగ్ వెళ్లిన దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో పానగల్లులో విషాధఛాయలు అలుముకున్నాయి.

### రూ.2లక్షలు ఆర్థిక సహాయం ప్రకటించిన కంచర్ల ..

పానగల్ వద్ద మారి న్ంగ్ వాక్ చేస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొని మరణించిన ఓర్సు విష్ణుమూర్తి స్వప్న దంపతుల పార్థీవ దేహాలను నల్లగొం
డ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో సందర్శించి నివాళులర్పించారు. ఎన్‌జి కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చరర్‌గా పని చేస్తున్న విష్ణుమూర్తి అతని భార్య స్వప్న రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత దురదృష్టకరమైన విషయమని వారి పిల్లలు అనాధలయ్యారని వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. వారి పిల్లల పేరు మీద రూ.2 లక్షలు డిపాజిట్ చేస్తామని ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా ఆదకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, కౌన్సిలర్ అలకుంట్ల మోహన్‌బాబు, పట్టణ పార్టీ కార్యదర్శి





## పథకాల కార్డు గురించి ప్రజలకు వివరించి కార్డులు అందజేసిన దైద రవీందర్



**నకిరేకల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో చీమలగడ్డ 5వ వార్డులో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే 6 గ్యారెంటీ పథకాల గురించి మహిళలకు, ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని తెలుపగా ప్రజలు, మహిళలు ముక్తకంఠంతో ఈ పథకాలు అమలు అయితే మా జీవితాలు మారుతాయిఅని ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాం అని తెలిపారు. ఈ సందర్భంగా దైద రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పథకాలు తెలంగాణ ప్రజల మనసుకు హత్తుకొనేలా ఉన్నాయని కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలు తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కాంగ్రెస్ పార్టీ చెప్తే చేసే పార్టీ అని రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 6 గ్యారెంటీ పథకాలను అమలుచేస్తుంది కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ తెలిపారు. ఈకార్యక్రమంలో 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ యాదవ్, యండి యూసుఫ్, అబ్దుల్ మజీద్, చెరుపల్లిసైదుల, దీకొండ ధనమ్మ, వంటెపాక ప్రసాద్, పశుపతి, మల్లయ్య, రఘుపతి, పందిరి సతీష్, బిక్షపతి, శ్రీను, నాగమ్మ, లింగయ్య, మార్కండేయ, యాదగిరి పాల్గొన్నారు.

## కేసిఆర్ కుటుంబ దోపిడిని ఆపుదాం

–ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తాం

–ఏసీసీ కార్యదర్శి పీ.సీ విశ్వనాథ్



**భువనగిరి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్న కేసీఆర్ కుటుంబ దోపిడీని ఆపుతాం .. దోపిడికి గురవుతున్న బడ్జెట్‌తోనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సహా ఇంచార్జ్ పీసీ విష్ణునాథ్ అన్నారు. సోమవారం పీసీసీ ఆదేశాల మేరకు భువనగిరి నియోజకవర్గానికి విచ్చేసి డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల రామాంజనేయుడుగౌడ్, జిట్టా బాలకృష్ణారెడ్డిలతో కలిసి స్థానిక రహదారి బంగ్లాలో విలేకరులతో మాట్లాడుతూ .. తుక్కాగూడలో కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభ విజయవంతమైందని సభ విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియమ్మ చేతులమీదుగా రాష్ట్రంలో ప్రభుత్వ హయాంలో చేయబోవు 6 గ్యారెంటీ పథకాలను విడుదల చేయడం జరిగిందని, ఏ విధంగా తెలంగాణ రాష్ట్రం ఇస్తామని హామీ ఇచ్చామో అదేవిధంగా కచ్చితంగా ఆ 6 గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని, దీనికి నిదర్శనం కర్ణాటక రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేపిస్తున్న తీరే నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తల ప్రజాప్రతినిధులు బైత్ లెవెల్ నుండి ఏఐసీసీ సీడబ్ల్యూసీ వరకు అన్ని స్థాయిలో ఉన్న నాయకులు తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి పనిచేస్తున్నామని అన్నారు. ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో 119 మంద ఏఐసీసీ నాయకులు ఒకే రోజు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని, ప్రజలందరూ కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని, ఎన్నికలు ముగిసే వరకు పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొని పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని అన్నారు. అనంతరం పట్టణంలో 27 వాడు జలీల్‌పుర ప్రాంతంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, పీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, బర్రె జహంగీర్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, దర్గాయి హరిప్రసాద్, బర్రె నరేష్, ఎం.డీ.బబ్లు, ఎం.డీ. అవేస్‌చిస్తీ, పిట్టల బాలరాజ్ నీలం పద్మ, గోదా రాహుల్‌గౌడ్, కౌన్సిలర్‌లు ఎం.డీ.నజీమా, సలావుద్దీన్, కైరం కొండ వెంకటేష్, ఈరపాక నరసింహా, పడిగల ప్రదీప్, చిక్కుల వెంకటేష్, కూర వెంకటేష్ కొల్లూరి రాజు, దర్గాయి దేవేందర్, వాకిటి అనంతరెడ్డి, గోద శ్రీనివాస్‌గౌడ్, కుక్కదూగు సోమయ్య, ఎం.డీ.మజర్, రఫీమోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.





# చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ..ర్యాలీ, ధర్నా

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ మంగళవారం పట్టణ టిడిపి కన్వీనర్, నందమూరి యువసేన జిల్లా కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు, రాష్ట్రమైనార్టీసెల్ ఉపాధ్యక్షులు నసీరోద్దీన్‌బాబా, మండల కన్వీనర్ చిలకల వెంకన్నయాదవ్, ప్రచారకార్యదర్శి ఉప్పలపాటి గోపాలకృష్ణ, రాష్ట్ర దళిత అధికారప్రతినిధి నూకపంగ కాశయ్య, గంధం శ్రీనివాస్, నాగేందర్, చవల వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, రమేష్‌నాయక్, బొట్టు



శ్రీను, శంకర్‌రావు, అనంతరాములు, ప్రభాకర్, సైదులు, నవీన్, నాగరాజు, శోభన్, పాల్గొన్నారు.

## వాడవాడాలా ఘనంగా గణేష్ ఉత్సవాలు

**మిర్యాలగూడ క్రైం/రూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించారు. విగ్రహాల వద్ద మండపాలు ఏర్పాటు చేసి శక్తి కొలది వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా పూజాధికాలు నిర్వహించారు. తీరుతీరు గణనాధులతో వాడవాడలా వెలిసిన గణేష్ మండపాలు భక్తులను అకట్టుకున్నాయి. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. మిర్యాలగూడ పట్టణంలోని 20వ వార్డు కోదండరామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బిఎల్ఆర్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ఉండాలని ఉండాలని, ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కులమతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు.నవరాత్రులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని



పలు మండపాలకు కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) విగ్రహాలను విరాళంగా అందజేయడమే కాకుండా ప్రత్యక్షంగా పలు మండపాలలో జరిగిన పూజా కార్యక్రమాలకు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, పట్టణ గణేష్ ఉత్సవ కమిటి అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, గార్లపాటి పండిత్‌రెడ్డి, బండారు నర్సింహ, దయాకర్‌రెడ్డి, బొజ్జ మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మండడి కిశోర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, మోహన్, రాంరెడ్డి, బొగ్గారపు యాదగిరి, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమోదం పట్ల

### -బిజెపి మహిళా మోర్చా అధ్వర్యంలో ర్యాలీ

**మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ ప్రకటిస్తూ క్యాబినెట్ అమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ హనుమాన్‌పేట ఐలమ్మ విగ్రహం నుండి గాంధీ బొమ్మ వరకు విద్యార్థినిలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కొండేటి సరిత మాట్లాడుతూ దేశ ఉజ్వల భవిష్యత్తుకు మహిళలకు చేస్తున్న కృషిని, వారి శక్తిని గుర్తించి నేడు 33శాతం రిజర్వేషన్ కలిపించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు మోదీ హయాంలో కార్యరూపం దాల్చడం భారతదేశ చరిత్రలో సువర్ణ మట్టంగా



నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రా3వు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి, మండల పార్టీ అధ్యక్షురాలు యాదమ్మ, పట్టణ ప్రధానకార్యదర్శి చిలకూరి శ్యామ్, చల్లభట్ల సీతారాంరెడ్డి, అశోక్‌రెడ్డి, షేక్ భాషా, కొండేటి శేఖర్, వేణు, రేణుక, విజయలక్ష్మి, మాలతి, సంధ్యారాణి, వసంత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## విభేదాలు సృష్టించే సినిమాలను సెన్సార్‌బోర్డు నిషేదించాలి

**మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని కులం, మతం రంగు పూస్తున్నారని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో అయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి నాయకుల సారధ్యంలో విడుదల కానున్న రజాకార్ సినిమాను నిషేదించాలని, ప్రస్తుతం ఎన్నికల సమయంలో ఇలాంటి సినిమాలు విడుదల కావడం పట్ల ప్రజల్లో విబేధాలు వస్తాయని, వెంటనే అ సినిమాను సెన్సార్‌బోర్డు నిషేదించాలని కోరారు. తెలంగాణలో ప్రజలందరూ సమరస్యంగా జీవిస్తున్నారని, ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించి రాజకీయంగా లబ్దిపొందాలని చూస్తున్నారని అరోపించారు. విబేధాలు



సృష్టించే సినిమాలను సెన్సార్ బోర్డు నిషేదించాలని కోరారు. ప్రస్తుతం జరగబోయే ఎన్నికల్లో ఆ రిజర్వేషన్లు అమలు చేయాలని, రాష్ట్ర యూనిట్‌గా దామాషా పద్దతిలో ఎన్నికలు జరిపి పార్టీలకు వచ్చిన ఓట్ల ఆధారంగా సీట్లను కేటాయించాలన్నారు. దీని వల్ల ఎన్నికల వ్యయం పూర్తిగా తగ్గిపోతుందన్నారు. ఈసమావేశంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మూడావత్ రవినాయక్, జిల్లా కమిటి సభ్యులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు కందుకూరి రమేష్, లక్ష్మీనారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో గంజాయి బ్యాచ్ హల్‌చల్ చేస్తూ నల్లాలను ధ్వంసం చేస్తున్నారని పాఠశాల చైర్మన్ చిలుముల లక్ష్మీనర్సింహ్మ పట్టణ ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. అకతాయిలు సెలవు దినాల్లో పాఠశాల ముగిసిన తర్వాత పాఠశాలలోకి ప్రవేశించి మద్యం తాగుతూ, గంజాయి సేవిస్తూ నానా హంగామా సృష్టిస్తున్నారన్నారు. శనివారం నుండి వరుసగా సెలవు దినాలు రావడంతో తాగునీటి, వంటకు వినియోగించే, మరుగు దొడ్లలోని నల్లాలను ధ్వంసం చేశారని తెలిపారు. పోలీసులు బాధ్యులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అయన కోరారు.






## విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి

**ఆలేరు, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త):**



ఆలేరు పట్టణ కేంద్రంలోని కాటమయ్య నగర్ కాలనీలో కరెంట్ షాక్‌కు గురై శ్రీముక్క రాజు(20) మృతి చెందాడు. స్థానికులు ఆలేరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతిని తండ్రి దశరథ భార్య విజయ వీరిని కూతురు రేవతి, కొడుకు రాజు కలిసి కాటమయ్య నగర్‌లో నివసిస్తున్నారు. ఆదివారం రాత్రి ఇంటి స్లాబ్పై నుండి వెళ్తున్న విద్యుత్ సర్వీస్ వైరు తెగి స్లాబ్పై ఉన్న సీకులపై పడడంతో ఇంటి మొత్తం కరెంట్ పాస్ అయింది. రాత్రి 9 గంటలకు పనులు ముగించుకొని వచ్చిన రాజు స్నానం చేసి ఇంటి ముందు దండెంపై వేసిన టవలు తీసుకుందామని దండెమును పట్టుకన్నాడు. దీంతో విద్యుత్‌షాక్ తగలడంతో షాక్‌కు గురై కింద పడిపోయాడు. తల్లిదండ్రులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు చెక్ చేసి అప్పటికే మృతి చెందాదని తెలిపారు. సోమవారం పోలీసులు పంచానామా చేసి మృతుని తండ్రి దశరథ ఇచ్చిన పిర్యాదుతో కేసు నమోదు చేశామని ఎస్ఐ వెంకటశ్రీను తెలిపారు.

## బోనాలతో అంగన్వాడి ఉద్యోగుల నిరసన

**ఆలేరు, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త):**



అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కారం చేసి సమ్మెను విరమింపజేయాలని సీఐటీయు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పట్టణ కేంద్రంలో వేణు కాంప్లెక్స్ ఆవరణ ముందు మానవహారం నిర్మించి బోనాలు ఎత్తుకొని తాసిల్దార్ కార్యాలయం సమ్మె శిబిరం వరకు నిరసన తెలిపారు. ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం ఉద్యోగ భద్రత ఆరోగ్య భద్రత కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే స్పందించి మా సమస్యలు పరిష్కారం చేసి మా సమ్మెను విరమింపచేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సమ్మెను ఉధృతం చేసి పోరాటం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## జీవాల పెంపకదారులకు రాష్ట ప్రభుత్వం అండగా ఉంది: జెల్లీ నర్సింహులు

**ఆలేరు, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త):**

జీవాల పెంపకదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని గొర్లకాపరి సంఘం జిల్లా డైరెక్టర్, ఆత్మ కమిటీ చైర్మన్ జెల్లీ నర్సింహులు అన్నారు. మంగళవారం రోజున స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు రెండో విడత గొర్రెల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకల, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, ఎంపీసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, సింగల్ డైరెక్టర్ కుల్ల సిద్దులు, కురుమ సంఘం మండల అధ్యక్షులు జూకంటి ఉప్పలయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో రాబోయేది పేదల ప్రభుత్వం సీడబ్ల్యూసీ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:

రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రాబోయేది పేదల ప్రభుత్వమైన కాంగ్రెస్ పార్టీ అని సీడబ్ల్యూసీ సభ్యులు మాజీ మంత్రి ఎన్ రాఘువీరారెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. ఈ నెల 17న హైదరాబాద్‌లోని భారీ విజయభేరి బహిరంగ సభలో సోనియా గాంధీ కేంద్ర కాంగ్రెస్ నాయకులు ప్రకటించిన గ్యారెంటీ కార్డు నియోజకవర్గ స్థాయిలో మండల కేంద్రంలో గ్యారంటీ కార్డు మాజీ మంత్రి తెలంగాణ రాష్ట్ర పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డితో కలిసి మండల అద్యక్షులు తూముల సురేస్‌రావు ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు 2500 రూపాయలు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఎక్కడికి వెళ్లినా ఆర్టీసీ ప్రయాణం చేసే మహిళలకు బస్‌పాస్ సౌకర్యం కల్పిస్తామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లుబో బాగంగా ఇండ్లులేని వారికి ఇంటి స్థలంతో



పాటు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. మండలానికి విచ్చేసిన కాంగ్రెస్ నాయకులకు మండల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అద్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, మండల పార్టీ అద్యక్షులు తుమూల సురేష్‌రావు, ఎంపీటీసీ కొండేటి పవన్, మాజీ జెడ్‌పీటీసీ పిన్నని కోటేశ్వరరావు, నాయకులు ప్రకాశ్‌రెడ్డి, అర్థికేశవులు, ధరావత్ రవీందర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టడం హర్షనీయం

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ చొరవతోనే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టిందని మహిళలకు చట్టసభలో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం నూతన పార్లమెంట్ భవనంలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేయడం హర్షనీయమని జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్ని పార్టీలను కలుపుకొని డిల్లీలో మహిళా బిల్లు



ప్రవేశపెట్టాలని గత కొంతకాలం క్రితం దర్నా చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ప్రారంబం కావడానికి ముందే తమ నాయకులు బీఆర్ఎస్ వ్యవస్తాపకులు, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధానమంత్రికి ఈ సమావేశంలోనే మహిళా బిల్లు ప్రవేశపెట్టాలని లేఖ రాశారని అందుకే బీఆర్ఎస్ చొరవ వల్లే మహిళా బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మహిళలు రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు.

## ప్రతిభకు ఆర్థికలేమి అడ్డంకి కాకూడదు

త్రిపురారం,19సెప్టెంబర్,ప్రభావార్త:

ప్రతిభకు ఆర్థికలేమి అడ్డంకి కాకూడదనే ఉద్ధేశ్యంతో అవసరం,ఆపద ఉందని తెలిసిన మరుక్షణమే మీకు నేనున్నానంటూ ఆపద్బాంధవుడిలా ఆదుకునే డిఎస్పీ వేణుగోపాల్‌రెడ్డి ఆందరికీ ఆదర్శప్రాయుడు. సమాజంలో మంచి గుర్తింపు ఉన్న ఆయన పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆయన నైజం. వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన నూకల వేణుగోపాల్‌రెడ్డి ఉద్యోగరీత్యా డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఆయన దృష్టికి వచ్చిన పలు సమస్యల పట్ల మానవతాధృక్పదంతో స్పందించి పలువురికి తనవంతు సహాయం అందిస్తున్నారు. ఇందులో భాగంగా డిసిసిఐ తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల క్రెట్ జట్టుకు ఎంపికైన త్రిపురారం మండలంలోని మాటూరు గ్రామానికి చెందిన ధనావత్ వసరాంకు క్రికెట్ కిట్ కొనుగోలు నిమిత్తం 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభకు ఆర్థికలేమి అడ్డంకి కాకూడదు అని అన్నారు. ఆయనను పలువురు అభినందించారు.



## కొలువుదీరిన గణనాధులు

త్రిపురారం,19సెప్టెంబర్,ప్రభావార్త:

వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు వివిద గ్రామాలలో సోమవారం ఊరువాడలా ప్రత్యేకంగా అలంకరించిన మండపాలలో బొజ్జగణపయ్య కొలువుదీరాడు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడి విగ్రహాలకు సాంప్రదాయ బద్దంగా భక్తులు పూజలు నిర్వహించారు. వాడవాడలా కొలువుదీరిన గణేషుడు ప్రత్యేక పూజలు అందుకుని సకల దేవతలు పూజించే సర్వేశ్వరుడిగా తొలి పూజలు అందుకుని భక్తులకు అభయ ప్రదానం చేశారు. భాద్రపద శుక్ల చవితిని వినాయక చవితిగా జరుపుకోవడం హిందువుల ఆనవాయితీ, ఈ సందర్భంగా చిన్న, పెద్ద తేడా లేకుండా ఆనందోత్సాహాల మధ్య భక్తి శ్రద్దలతో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలుప్రారంభించారు. గణేష్ మహారాజ్‌కి జై,గణపతి బొప్పా మోరియా అంటూ జై బోలో గణేష్ మహారాజ్‌కి అంటూ స్వామివారిని ఘనంగా శ్లాఘించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

త్రిపురారం,19సెప్టెంబర్,ప్రభావార్త:

మండల కేంద్రానికి చెందిన అనుముల నాగయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృతదేహంపై ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు కృష్ణారెడ్డి, కోటిరెడ్డి,బాలయ్య, శ్యాంసుందర్‌రెడ్డి,సైదులు,విజయ్ తదితరులు ఉన్నారు. అదేవిదంగా మృతుని కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

## మట్టి విగ్రహాలను పూజించి..పర్యావరణాన్ని కాపాడుదాం

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



పట్టణంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర కస్తూరిఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్ సౌజన్యంతో మట్టి విగ్రహాలను కస్తూరి ఫౌండేషన్ నల్లగొండ జిల్లా కో-అర్డినేటర్ గుడిపాటి కోటయ్యయాదవ్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మా ఫౌండేషన్ అధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేస్తున్నామన్నారు. ప్లాస్టర్ అఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలతో నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై మట్టితో తయారు చేసిన వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, పోలేబోయిన జనార్ధన్, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, గంగుల బిక్షంయాదవ్, షేక్ ఉస్మాన్, నాయిని వెంకటయ్య, మందుల అశోక్‌కుమార్, కురవనాయక్, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలి

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ ప్రియాంక అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించి మాట్లాడారు. మండలంలోని గ్రామాల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా ఆరోగ్యం సిబ్బంది చొరవ చూపాలని సూచించారు. ప్రతి మహిళకు రక్త నమూనా పరీక్షలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని, సిబ్బంది ప్రతిరోజు ఉదయం మధ్యాహ్నం సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలన్నారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు స్రవంతి, లింగమూర్తి, హెచ్ఈఓ చంద్రశేఖర్, రాజు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## మోడీ పాలనలోనే పేదలకు న్యాయం

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనంతరం వివిధ గణపతి విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన పిడమర్తి రామనర్సయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అద్యక్షులు పోకల రాములు, జిల్లా నాయకులు కట్కూరి కార్తీక్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మదు, యువ నాయకులు తూముల సాయిప్రసాద్, చెన్ను రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 20 క్వింటాల పీడీఎస్ బియ్యం పట్టివేత

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:



మండల పరిదిలోని దర్మపురం గ్రామంలో అక్రమంగా విలువచేసిన 20 క్వింటాల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు సోమవారం రాత్రి పట్టుకున్నట్లు ఎస్ఐ నర్సింగ్ వెంకన్నగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వసనీయ సమాచారం మేరకు గ్రామానికి చెందిన పొలిశెట్టి సూర్యనారాయణ గృహంలో సోదాలు నిర్వహించగా 43 బస్తాలు ప్రభుత్వం పంపినీ చేసే రేషన్ బియ్యం లభించాయని ఈ రేషన్ బియ్యంను పొలిశెట్టి సూర్యనారాయణ గ్రామంతో పాటు చుట్టూ పక్కల గ్రామాల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక దరకు అమ్ముటకు తన ఇంట్లో నిల్వ చేసినట్లు గుర్తించి పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అంగన్వాడీలకు సంఘీభావం తెలిపిన టీడీపీ నాయకులు

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:



తమ సమస్యల పరిష్కారానికి గత తొమ్మిది రోజులుగా దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టిన అంగన్వాడీలకు సోమవారం టీడీపీ నాయకులు సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి పిట్ట రాంరెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అద్యక్షులు శెట్టిపల్లి సైదులు, ప్రధాన కార్యదర్శి రాయిరాల వంశీ, నాయకులు దరావత్ వెంకన్న, చనగాని మల్లయ్య, లింగయ్య, ఆలీ, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి కొండంత అండ



ఆలేరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త: ఏజెంట్ ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు కొండంత అండగా నిలుస్తుందని శారజీపేట గ్రామ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు అన్నారు. ఆలేరు మండల కేంద్రం శారజీపేట గ్రామంలో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశ ారు. ఎంపీటీసీ నరేందర్‌రెడ్డి, ఆర్ఐ సత్యనారాయణరెడ్డి, సోమయ్య ,పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభతో బీఆర్ఎస్‌పార్టీలో వణుకు

**వలిగొండ, ప్రభాతవార్త :**

హైద్రాబాద్ తుక్కుగూడలో జరిగిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభకు వచ్చిన తెలంగాణ ప్రజలను చూసి బీఆర్ఎస్ పార్టీ నేతలకు ముఖ్యమంత్రి కేసిఆర్‌కు వణుకు పుట్టిందని భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంజాల రామాంజనేయుడుగౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ .. విజయభేరి సభకు భువనగిరి నియోజకవర్గం నుండి 500ల పైచిలుకు వాహనాలలో 25వేల మంది బయలుదేరారని అన్నారు. తెలంగాణ సాధించుకున్న తరువాత 10సంవత్సరాలు పాలించి అబద్ధపు హామీలతో ప్రజలను నమ్మించి దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు 3 ఎకరాల భూమిని ఇస్తానని, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని, అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కి లక్షలాది కోట్లు కూడగట్టుకుని ప్రజలను మోసం చేస్తున్నాడని, ప్రజలు గ్రహించాలని బీఆర్ఎస్ పార్టీని తెలంగాణ నుండి తరిమి వేసేందుకు సిద్ధం అయినారని అన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ ఋణం తీర్చుకోవడానికి యావత్ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని, 6 గ్యారెంటీ హామీలను నెరవేర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నమ్ముతున్నారని, రాబోయే ఎన్నికలలో రాష్ట్రం, కేంద్రం విజయం సాధించి



దేశానికి రాహుల్‌గాంధీని ప్రధాని కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడి స్థానిక రేణుకాదేవి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. అదేవిధంగా స్థానిక కంటమహేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం పెద్దలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాకిటి పద్మఅనంతరెడ్డి, తుమ్మల యుగేందర్‌రెడ్డి, బద్ధం సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, బడుగు సత్యనారాయణ, పబ్బు శ్రీను, పంజాల రమేష్, కందాడి రామకృష్ణారెడ్డి, చిలుగురి సత్తిరెడ్డి, ఎంపీటీసీ గూడూరు వెంకట్‌రెడ్డి, బత్తిని సైదులుగౌడ్, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల్లో రాజకీయ జోక్యం ఉండవద్దు

**మోత్కూరు, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంద్ రాజకీయ జోక్యంతో బీఆర్ఎస్ బంధుగా మారిందని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి అన్నారు. మోత్కూరుమండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. పేద ప్రజలకు చేరాల్సిన దళితబంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, రాజకీయ ప్రజాప్రతినిధుల జోక్యంతో కేవలం అధికార పార్టీకి చెందిన కొంతమంది కార్యకర్తలకు ఇవ్వడంతో అర్హులైన వారందరూ ధరఖాస్తు చేసుకోవాలని చెప్పగానే నానా అవస్థలు పడి ఆఫీసుల చుట్టూ తిరిగి, డబ్బులు ఖర్చుపెట్టి, ధరఖాస్తు చేసుకుని ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుందోనని, ప్రజలు ఎదురుచూస్తుంటే ఎవరికి తెలియకుండా అదికార పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల్లో పథకాలకు అర్హుల లేని వారి కార్యకర్తలను ఎంపిక చేసి అమలు చేయడం దుర్మార్గమని అన్నారు. ప్రజలకు ఆశలు



కల్పించి, ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలతో ఎన్నుకోవడిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పథకాలను అదికార పార్టీ కార్యకర్తలకు ఉపాధి బందు మార్చారని విమర్శించారు. అర్హులందరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వలేని ప్రభుత్వం, గృహలక్ష్మి పథకం పేరుతో, మరో మోసం చేస్తున్నారని, మాయ మాటలతో సీఎం, నిరుపేదలను మభ్యపెడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పథకాలలో రాజకీయ, ప్రజాప్రతినిధుల జోక్యం లేకుండా అర్హులైన పేదలను గ్రామసభల ద్వారా గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అందించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అర్హులైన పేదలను సమీకరించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు మెతుకు అంజయ్య ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ హస్తం వైపు గిరిజన తండాల చూపు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

గిరిజన తండాల చూపు కాంగ్రెస్ పార్టీ హస్తం వైపు ఉందని మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యమని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోరెడ్డి జ్యోతి అయోధ్య రెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలంలోని బిల్యా తండా గ్రా శాఖ నూతన అధ్యక్షుడిగా భూక్యా రమేష్, నాయక్‌కు నియామక పత్రం ఉపాధ్యక్షుడు భూక్యా రాజు నాయక్, సెక్రెటరీ భూక్యా శ్రీకాంత్ వైస్ ప్రెసిడెంట్ భూక్యా శ్రీకాంత్, భూక్యా మోహన్ నాయక్, కోశాధికారి భూక్యా భాను తేజ, భూక్యా శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ అధ్యక్షుడు అందజేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు గిరిజన యువకులు



ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మోతీరాం తండా సర్పంచ్ బానోత్ బిచ్చు నాయక్, ముక్కలపల్లి ఎంపీటీసీ సభ్యులు దీరావత్ ప్రతిభా రాజేష్ నాయక్, సేవాదళ్ మండల అధ్యక్షుడు తలారి అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోట సురేష్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగులకు 9వ రోజు సమ్మె సందర్భంగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ అమలు చేయాలని, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌కు గ్రాట్యుటీ అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుని బేఖారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. అంగన్వాడీలకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ని టీచర్స్‌కి పది లక్షలు, ఆయాలకు ఐదు లక్షలు ఇవ్వాలని, ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకులు కొక్కొండ లింగయ్య, సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి మాతయ్య, సిఐటియు నాయకులు గడ్డమీది నరసింహ, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జ్యోతి శ్యామల, పి.సునీత, స్వరూప, కే.సుజిత, లావణ్య, రజిని, భాగ్య, స్వప్న, క్రాంతి, జ్ఞానేశ్వరి, పరమేశ్వరి, బాలమణి, రమ్య, అనిత తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలో వినాయకచవితి వేడుకలు

**మోత్కూరు, ప్రభాతవార్త :**

వినాయక చవితిని పురస్కరించుకుని మోత్కూరు పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మున్సిపల్ కమీషనర్ సీ.శ్రీకాంత్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, అన్ని వార్డుల కౌన్సిలర్‌లు, కో.ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి




# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించిన అంగన్‌వాడీ సిబ్బంది

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త ::**



పోచంపల్లిలో అంగన్‌వాడీల నిరవధిక సమ్మె గత 9 రోజులుగా కొనసాగుతంది. ఈ నేపథ్యంలో మంగళవారం అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌లు తమ డిమాండ్‌ల పట్ల ప్రభుత్వ అలసత్వ వైఖరికి నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడి అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# సర్పంచ్ నగేష్‌ను సన్మానించిన వార్డు సభ్యులు

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



ఇటీవల కేంద్ర కమిటీ నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2023 సర్వేలో ఉత్తమ గ్రామపంచాయతీ ప్రశంసా పురస్కారాన్ని అందుకున్న సర్పంచ్ జెన్నాయికోడె నగేష్‌ను వార్డుమెంబర్‌లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ .. గ్రామ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, గ్రామ అభివృద్ధికి సహకరించిన వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ .. ముందు ముందు కూడా మీ సహకారం ఇలానే ఉండాలని ఇప్పటి వరకు గ్రామంలో 90 శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్యభాస్కర్, సెక్రటరి తుమ్మల ఆనంద్‌కుమార్, మాజీ సర్పంచ్, కో.ఆప్షన్ సభ్యులు యాస లక్ష్మారెడ్డి, వార్డుమెంబర్ కోరే మల్లేష్, పంజాల పద్మనర్సయ్య, యాస విజయ వెంకట్‌రెడ్డి, లోడి శ్రీను, లోడి నాగమ్మ, ఎలిమినేటి మురళి, ఉగ్గె మహాలక్ష్మి, నరేష్, వేముల లావణ్య, నర్సింహారావు, బొబ్బలి అంజిరెడ్డి, కలెక్టర్ సుదర్శన్, పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్ల తాళాలను పగులగొట్టి కొత్త తాళం వేసుకున్న సిడిపిఓ, సూపర్వైజర్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంతో సహా బిలియా నాయక్ తండా, మల్కాపూర్, బద్దూ తండా, కెసియా తండా, తిరుమలాపూర్ గ్రామంలోని రెండు అంగన్వాడీ సెంటర్లలో కలిపి మొత్తం 7 అంగన్వాడీ సెంటర్లకు మంగళవారం సిడిపిఓ చంద్రకళ, సూపర్వైజర్ విజయ రాణిలు అంగన్వాడీ సెంటర్ల తాళాలను పగులగొట్టి కొత్త తాళాలను వేసి వెళ్లారు.

# ప్రభుత్వమా అంగన్వాడీల పట్ల పద్ధతి మార్చుకో

**రాజాపేట ప్రభాతవార్త:**



అంగన్వాడీ టీచర్లు, సహాయకులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాని చేస్తున్న ఆందోళన 9వ రోజుకి చేరిన నేపథ్యంలో మంగళవారం రాజాపేట మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన దీక్ష శిబిరానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్కుమార్ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీలకు కనీస వేతన చట్టం అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాడ్ చేశారు. అంగన్వాడీల పట్ల ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదన్నారు. అంగన్వాడీలు చేపట్టిన ఉద్యమానికి అనేక వర్గాల మద్దతు ఉందన్నారు. అంగన్వాడీల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న, అంగన్వాడీ నేతుల భాగ్యలక్ష్మి, భూలక్ష్మి, బాలలక్ష్మి, శోభ, రజిత తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా భారీ ర్యాలీ, రాస్తారోకో, కొవ్వొత్తుల ప్రదర్శన

### ప్ల కార్డులతో ప్రదర్శన, నినాదాలతో మార్మోగిన వీధులు

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా నేరేడుచర్లలో భారీ ర్యాలీ, రాస్తారోకో, కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకుడు పాల్వాయి రమేష్ దుకాణం నుండి పార్టీ నాయకులు, సానుభూతి పరులు, చంద్రబాబు అభిమానులు, వివిధ పార్టీల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నినాదాలు చేస్తూ స్థానిక ప్రధాన వీధులలో భారీ ప్రదర్శనగా ప్రధాన కూడలి వద్దకు వెళ్లి మిర్యాలగూడ–కోదాడ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికమని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకుడు పాల్వాయి రమేష్, పట్టణ, మండల అధ్యక్షులు పొనుగోటి జంగారావు, ఇంజమూరి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొనతం చిన వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు ధూళిపాల ధనుంజయనాయుడు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి చెన్నబోయిన సైదులు, మాజీ



సర్పంచ్‌లు ఆకారపు వెంకటేశ్వర్లు, చింతమల్ల సైదులు, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుడుగుంట్ల సైదులు, కౌన్సిలర్ వేమూరి నారాయణ నాగేణి, కెకె మీడియా అధినేత సుంకర క్రాంతికుమార్, డాక్టర్ పర్వతనేని వెంకటేశ్వరరావు, నాయకులు కొణిజేటి జ్యోతిబాబు, తాటికొండ శ్రీరాంరెడ్డి, కొదమగుండ్ల నగేష్, పాతూరి శ్రీనివాసరావు, రావుల సత్యం, నీలా రామ్మూర్తి, కొనతం ఆదిరెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, అభిమానులు నిమ్మగడ్డ సుబ్బారావు, కుంకు మోహన్‌రావు, వెంగళరావు, కిశోర్, శేఖర్, అల్లు నాగభూషణం, సురేష్, వెంకటేశ్వరరావు, రామయ్య, పుల్లయ్య, అన్నపూర్ణ, ప్రదీప్తి, అనిత, ఆదిలక్ష్మి, పద్మ, లక్ష్మి, ఉష, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని రాస్తారోకో

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త

నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని నేరేడుచర్లలో మంగళవారం ప్రజాపంథా ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా పేదలు గుడిలు వేసుకొని నివాస స్థలం కోసం పోరాడుతుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంచేస్తుందని ఆరోపించారు. రెవిన్యూ, పోలీస్ అక్రమ కేసులు బనాయిస్తూ పేద మహిళలను జైలుకు పంపి ఇబ్బందులకు గురి చేస్తున్నారని విచారం వ్యక్తంచేశారు. నివాస హక్కు కల్పించవలసిన ప్రభుత్వం కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తుంటే వాళ్ల హక్కులను కాపాడుకునేందుకు, ఇండ్ల స్థలాలు సాధించుకునేందుకు అనేక రూపాలలో పోరాటాలు చేసి కలెక్టర్‌కు, స్థానిక ఎమ్మెల్యేకు, ఎమ్మార్వోలకు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం



శూన్యమైందన్నారు. ఈ రాస్తారోకోను పోలీసులు భగ్నం చేసి నాయకులను అరెస్ట్ చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించగా ఇండ్ల స్థలాల కోసం పోరాడుతున్న వాళ్లను అక్రమంగా అరెస్ట్ చేయడం అమానుషమన్నారు. ఈ రాస్తారోకోలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి ఎర్ర అఖిల్, జిల్లా నాయకులుపెద్ద నాగన్న, పార్టీ నాయకులు వాసపల్లయ్య, పావని, హుస్సేన్, కరుణాకర్, మరియమ్మ, మాలాంబి, ఫాతిమా, సత్యక్క, కొమరయ్య, నర్సమ్మ, గోగుల వీరబాబు పాల్గొన్నారు.

## మండలవ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు

మఠంపల్లి సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త

మండలవ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాలను భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. సోమవారం ఉదయం గణేష్ మండపాలను కన్నుల పండువగా అలంకరించి వివిధ ప్రాంతాల్లో ఉన్న గణేష్ విగ్రహాలను డిజె సౌండ్లు, డప్పు, డ్యాన్సులతో మండపాల వద్దకు తరలించి మండపాలలో కొలువైన గణనాథుని విగ్రహాల వద్ద పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం గణేష్ మండపాల వద్ద భక్తి విభావరి కార్యక్రమాలు, భజనకార్యక్రమాలతో కోలాహలం నెలకొంది. మండలకేంద్రంలోని రెడ్డీస్ రివార్, ముదిరాజ్ సంఘం, గౌడసంఘం, యాదవసంఘం, దుర్గానగర్, పాతబస్టాండ్ సెంటర్‌లో విగ్రహాల ఏర్పాటు అనంతరం ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం పలు గణేష్ విగ్రహాల వద్ద ఉచిత అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చిరుమర్తి గెలుపుకు కృషి చేస్తున్న మండల నాయకులు

### అభివృద్ధి పనుల్లో చురుగ్గా పాల్గొంటున్న నేతలు

### ప్రజలకు చేసిన అభివృద్ధిని వివరిస్తున్న వైనం

రామన్నపేట, సెప్టెంబరు19 (ప్రభాతవార్త

బిఆరెస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తమ పార్టీ అభ్యర్థుల జాబితాను ముందస్తుగానే ప్రకటించిన విషయం అందరికీ విదితమే. ఈ నేపథ్యంలో ప్రకటించిన లిస్టులో నకిరేకల్ అసెంబ్లీ స్థానం నుండి అనుకున్నట్లుగానే ప్రస్తుత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు టికెట్టు లభించడంతో ఆ పార్టీ శ్రేణులు మండలంలో చురుగ్గా ప్రజలతో మమేకమై తిరుగుతుండటం అందరికీ కన్పిస్తున్న నిజం. ఇప్పటికే బిఆరెస్ మండల పార్టీ అధ్యకులు మందడి ఉదయ్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు లింగయ్య గెలుపే ఏకైక లక్ష్యంగా పెట్టుకుని అడుగులు వేస్తున్నారు. ఎమ్మెల్యేగా తమ నాయకుడిని గెలిపించుకోవడానికి ఉదయ్‌రెడ్డితో పాటుగా తెలంగాణ మలిదశ పోరాటంలో ముందుండి నడిచిన నాయకుడు మూడు పర్యాయాలు మండల పార్టీ అధ్యక్షులుగా, మార్కెట్ వైస్‌చైర్మన్‌గా పనిచేసిన బందెల రాములు, ప్రస్తుత మార్కెట్ వైస్‌చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశంయాదవ్‌లు ఆయా గ్రామాల బిఆరెస్ పార్టీ సర్పంచులు మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ముందుండి కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ పాల్గొంటున్నారు. ప్రస్తుతం మండలంలో ఆయా గ్రామాల్లో సి.సి రోడ్ల నిర్మాణం, వీదిలైట్ల ఏర్పాటు, కమ్యూనిటీ భవనాల నిర్మాణపు పనులే కాకుండా ఇతరత్రా పనులను ఎమ్మెల్యే ప్రారంభిస్తుండటంతో ప్రజల్లో మరింత ఆదరణ వస్తుండటంతో మండల నాయకులు ప్రజల్లోకి మరింతగా చొచ్చుకుపోగలుగుతున్నారని చెప్పొచ్చు. అవతలి పార్టీ నేతలపై విమర్శలు చేయకుండా తమ నాయకుడు చేపడుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ముందుకు పోవడం గమనార్హం. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలైన ఆసరా పింఛన్ల పంపిణీ, ముఖ్యంగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాల అమలు మాత్రం ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకో పోయినా లబ్దిదారుల కళ్లల్లో కన్పిస్తున్న ఆనందమే ఇందుకు ఉదాహరణగా తెలుస్తుంది. అలాగే రైతులకు రైతుబంధు, రైతుభీమా, గొల్లకుర్మలకు గొర్ల పంపిణీ, ముదిరాజ్,బెస్తలకు చేపపిల్లల పంపిణీ, దళితులకు దళితబంధు ద్వారా పదిలక్షల రూపాయలతో ఉపాది కల్పన, బిసిలకు బిసిబంధుతో లక్ష రూపాయలను అందజేయడం వంటి పథకాలతో బిఆరెస్ పార్టీ ప్రజల్లోకి వెళ్తుండటం మండలంలో నిత్యకృత్యంగా మారిందని చెప్పవచ్చు. ఇప్పటికే ఆయా గ్రామాల సర్పంచులు వెల్లంకి సర్పంచు ఎడ్ల మహేందర్‌రెడ్డి, సిరిపురం అప్పం లక్ష్మీనర్సు, ఎన్నారం మెట్టు మహేందర్‌రెడ్డి, నిధాన్‌పల్లి గుత్తా నర్సిరెడ్డి, లక్ష్మాపురం ఉప్పు ప్రకాష్‌లు వారి వారి గ్రామాల్లో చిరుమర్తి గెలుపుకు వారి పనుల్లో నిమగ్నమై ఉన్నారని వివరిస్తున్నారు.

# హుజూర్ నగర్ వార్త



## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా గణపతి నవరాత్రుల ఉత్సవాలు

మేళ్ళచెరువు సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త



స్థానిక వాసవిభవన్ ఆవరణలో మంగళవారం గణపతి నవరాత్రుల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. తూములూరి అభిలాష్ ఊర్మిళ, కలిదిండి జగన్‌మోహన్‌రావు నాగకుమారి, కలిదిండి లక్ష్మి ఆంజనేయులు మహాలక్ష్మి, గోళ్ల సంగయ్య పద్మావతి, పవ్వా ధనుంజయ గీత పీటలపై ఆశీనులై స్వామి వారికి హోమములు, పంచామృతాభిషేకములు, సహస్రనామార్చనలు, పారాయణములు జరిపించారు. శ్రీవాసవి కన్యక పరమేశ్వరి దేవి అమ్మవారికిసామూహిక కుంకుమార్చనలు, అభిషేకములు, హారతులు ఘనంగా జరిగాయి. అన్నప్రసాద వితరణ, భజనలు, విశేష అర్చనలు, పూజలు కన్నులపండువగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాలలో గణపతి నవరాత్రుల ఉత్సవములు, భజన కోలాటములతో ఊరేగింపులు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో బ్రాహ్మణోత్తములు, వేద పండితులు, ప్రజా ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భారీ సఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వీధి వీధినా నవరాత్రుల ఉత్సవాలు

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త

వినాయక చవితి పండుగను నేరేడుచర్ల పట్టణం, మండలంలో అన్ని గ్రామాలలో వీధి వీధినా అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయసిద్ధంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో, వీధుల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపాలల్లో గణనాధుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూలమాలలతో అలంకరించి వేద పండితులచే వేద మంత్రాలతో సంప్రదాయసిద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక జాన్‌పహాడ్‌రోడ్డులో ఆర్‌కె.కాంప్లెక్స్ వద్ద, ఎరువుల దుకాణం వద్ద, స్వాగత్ టాకీస్, పాలకేంద్రం వద్ద, ఎస్ఆర్‌కె అపార్ట్‌మెంట్, వెంకట రామధియేటర్ వద్ద, మున్సిపల్ రహదారిలో, గ్రంధాలయం వీధిలో, శివాజీనగర్, పాత నేరేడుచర్లలో, అంజలి స్కూల్‌లో, చింతబండ, ఎన్‌టిఆర్ కాలనీ, నర్సాయిగూడెం తదితర వీధుల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తుండటంతో ఆయా వీధుల్లో కోలాహలంగా కనిపించాయి. నిర్వాహకులు భక్తులకు కావలసిన ఏర్పాట్లను చేశారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*డిండి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎఐటియూసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు డిమాండ్‌చేశారు.సోమవారం మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమావేశం డిండి మండల సిపిఐ కార్యాలయంలో బల్మూరి లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు.ముఖ్య అతిథులుగా ఆయన మాట్లాడుతూ 5,6 నెలల పెండింగ్ బకాయిలు ఇవ్వాలని,గతంలో రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.3వేల జీతం ఇస్తానని ప్రకటించి, నేటికీ ఆ జీతం కార్మికుల ఖాతాలలో ఇప్పటికీ పడలేదనీ ఆవేదన వ్యక్తంచేశారు. వారికి ప్రతి నెల 5వ తేదీలోపు జీతాలు ఇవ్వాలని, కనీస వేతనం 26,000ఇస్తూ,ఉద్యోగభద్రత పిఎఫ్,ఈఎస్ఐ,సౌకర్యాలు కల్పించాలని డిమాండ్‌చేశారు.మెస్ చార్జీలు పెంచాలని,ప్రభుత్వమే గుడ్లను పంపిణీ చేయాలని, వంటగ్యాసులు ఇవ్వాలని,ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని,కార్మికులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందని డిమాండ్ చేశారు. ఈనెల 20వ తేదీన తెలంగాణ మధ్యాహ్నం భోజనం పథకం కార్మిక సంఘం ఎఐటియూసి ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు




కార్మికులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎఐటియూసి మండల అధ్యక్షులు బుష్పక లింగమయ్య, ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బలమూరి లక్ష్మయ్య, సిగ అలివేలు,జాజాల అలివేలు,గాయాల పద్మ,జంగాచారి కొంగర,అలివేల,ఈశ్వరమ్మ ,లక్ష్మమ్మ, నారమ్మ ,పెద్దమ్మ ,బాబు , గెల్వ మ్మ, ఇద్దమ్మా, తదిరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అబద్ధపు హామీలు ప్రజలు నమ్మే స్థితిలో లేరు

*తుంగతుర్తి 19 ప్రభాతవార్త*

తుక్కుగూడ సభలో కాంగ్రెస్ పార్టీ చేసిన అబద్ధపు హామీలను తెలంగాణ ప్రజలు నమ్మే స్థితిలో లేరని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు నేడు దేశానికి దిక్సూచిలా ఉన్నాయని అన్నారు. ఏ విధంగనైన అబద్ధపు హామీలతో ప్రజలను నమ్మించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు నాన తంటాలు పడుతూ ప్రజలను మోసం చేసేందుకు కుయుక్తులు పన్నుతున్నాయని ఆరోపించారు. ఈ అబద్ధపు హామీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని కాంగ్రెస్ పార్టీకి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సభలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ వారు పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో అమలు చేసి చూపించాలని సవాల్ విసిరారు. బిఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికలో చెప్పిన హామీలు నెరవేరుస్తూ చెప్పని పథకాలను కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధిపథంలో ముందుకు వెళ్తుందని అన్నారు. స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ నియోజకవర్గాన్ని సాగు



తాగు విద్య ఉద్యోగ వైద్య రంగంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ముచ్చటగా మూడోసారి తుంగతుర్తి నియోజకవర్గంలో గాదరి కిషోర్‌కుమార్ గెలుపు తథ్యమని అన్నారు.

## మహిళ ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

*నూతనకల్ 19 ప్రభాతవార్త*

ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే మహిళ ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డిఎంహెచ్ఓ కర్పూరం హర్షవర్ధన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా సిబ్బంది బాధ్యత వహించాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. పరిసర ప్రాంతాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా జాగ్రత్తలు వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి అశ్రితరెడ్డి, పిహెచ్ఎన్



తారమ్మ, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగనివాడీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

*తిరుమలగిరి 19 ప్రభాతవార్త*

వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకోని తుంగతుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలతో పాటు గ్రామాలల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి గ్రామంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు సోమవారం వినాయక విగ్రహాలను పెద్ద ఎత్తున ప్రతిష్టింపజేసి గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో పాటు తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అతిపెద్ద వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. నిర్వాహకులు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య ఆధ్వర్యంలో సోమవారం రాత్రి విగ్రహ ప్రతిష్టాపన అనంతరం వారి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం నుండి తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సిద్ధం చేశారు. ఆయా మండపాల కమిటీ సభ్యులు ముందస్తుగా పోలీసు వారితో అనుమతులు తీసుకోని విద్యుత్ కాంతులతో ప్రత్యేక అలంకరణ చేశారు. మున్సిపాల్టీ కేంద్రంతో పాటు మండలంలోని ఏ గ్రామానికి వెళ్లిన వీధులలో కోలాహలంగా ఉంది. మండపాల వద్ద మామిడి తోరణాలతో వీధిలైట్లతో ప్రత్యేక అలంకరణ చేసి ప్రజలను ఆకట్టుకునే విధంగా డెకరేషన్లు చేశారు.

## వినాయక చవితి వేడుకల్లో ఎమ్మెల్యే కిషోర్ దంపతులు

*తిరుమలగిరి 19 ప్రభాతవార్త*

వినాయక చవితి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ తన నివాసంలో దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవతి పండుగను పురస్కరించుకోని ఎమ్మెల్యే కిషోర్ దంపతులు గణనాధునికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అందరిని చల్లగా చూడాలని రాష్ట్ర మరియు తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలను విఘ్నేశ్వరుడు కరుణ కటాక్షం కలగాలని వారు ప్రత్యేక పూజలు చేశారు.

## ఘనంగా వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలు

*తుంగతుర్తి 19 ప్రభాతవార్త*

వినాయక చతుర్థిని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఆయా ఉత్సవ కమిటీలు విగ్రహాలను పెద్ద ఎత్తున ప్రతిష్టింపజేసి గణనాయకునికి పెద్ద ఎత్తున పూజలు నిర్వహిస్తున్నారు. నేటి నుండి తొమ్మిది రోజులు నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు భక్తులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఆయా ఉత్సవ కమిటీలు పోలీసులతో ముందస్తు అనుమతి తీసుకుని మండపాలను నిర్మించి అట్టి మండపాలను విద్యుత్ దీపాలతో రంగురంగుల కాగితాలతో అలంకరించి ఆయా మండపాల్లో ప్రతిష్టింపజేశారు. మండల వ్యాప్తంగా ఏ గ్రామంలో చూసిన ఏ వీధిలో చూసిన వినాయక మండపాలు పెద్ద ఎత్తున దర్శనమిస్తున్నాయి. అందుకోసం ప్రజలు పూజల కోసం మండపాల వద్ద బారులు తీస్తున్నారు. అంతేకాక ఇండ్లలో సైతం వినాయక పూజలు నిర్వహిస్తున్నారు. రంగురంగుల పూలతో మామిడి తోరణాలతో విద్యుదీపాలతో అలంకరించి మట్టి విగ్రహాలను సైతం ఇళ్లలో ప్రతిష్టింపజేసుకోని పూజలు నిర్వహిస్తున్నారు. ఏ విధమైన విఘ్నాలు జరగకుండా ప్రజలంతా సుఖ శాంతులతో జీవించాలని భక్తులు కోరుకుంటున్నారు.






## ప్రదానోపాధ్యాయులకు సన్మానం

*తిరుమలగిరి 19 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని వెలిశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన గెజిటెడ్ ప్రనోపాధ్యాయులు కె.అశోక్‌రెడ్డిని మంగళవారం ఆ పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయులుగా చేపట్టిన అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సహకారంతోటి పాఠశాలను ఎన్‌రోల్‌మెంట్ పెంపు కోసం విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపు కోసం కృషి చేస్తానని అన్నారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతగా విద్యార్థులకు అందించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రదానోపాధ్యాయులు శ్రావన్‌కుమార్, ఉపాధ్యాయులు దస్తగిరి, మల్లయ్య, రామాంజనేయులు, సంతోష్, నగేష్, ఉపేందర్, సంతోష్‌కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు సోమయ్య, ఉపాధ్యాయులు ఎల్లమ్మ, అటెండర్ యాకుబ్, స్కావెంజర్స్ బక్కయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవపై ర్యాలీ

*తిరుమలగిరి 19 ప్రభాతవార్త*




స్వచ్ఛత హీ సేవ పక్షోత్సవాల సందర్భంగా మండలంలోని వెలిశాల గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 15 నుండి అక్టోబర్ 2వ తేది జరిగే కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించామని చెప్పారు. విద్యార్థులు అనారోగ్యాలకు గురి కాకుండా ఉండాలంటే పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు టైఫాయిడ్, మలేరియా, డెంగు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు సోమయ్య, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రావన్‌కుమార్, మల్లయ్య, సంతోష్‌కుమార్, విద్యార్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత వినాయక మండపం ఏర్పాటు

*అడ్డగూడూరు 19 ప్రభాతవార్త*



మండల పరిధిలోని చౌళ్ల రామారం గ్రామపంచాయతీ వద్ద శ్రీరామ మిత్ర మండలి యూత్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ప్రతిష్టించే గణేష్ విగ్రహానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు మెట్టు భాస్కర్‌రెడ్డి సహకారంతో నిర్మించిన శాశ్వత వినాయక మండపాన్ని సోమవారం మాజీ సర్పంచ్ శకుంతల ప్రభాకర్‌రెడ్డి దంపతులు ప్రారంభించారు. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సహాయ సహకారాలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని ( భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆయన కోరారు. సభ్యులు సతీష్‌రెడ్డి, నవీన్‌కుమార్, సైమన్‌రెడ్డి, రఘువీరారెడ్డి, నరేందర్‌గౌడ్, హర్షవర్ధన్‌రెడ్డి, ఉమేష్‌రెడ్డి, సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

# వర్షాలు లేక ఎండిపోతున్న పత్తి పంట

### ...మనోవేధనకు గురువుతున్న రైతులు

*చండూరు,19సెప్టెంబర్,ప్రభావార్త:*

మండలంలో చాలావరకు పత్తి పంటలు సాగు చేసే రైతాంగం వానాకాలం జూన్ నెలలో మూడు నాలుగు వారాలు కురిసిన వర్షాలకు అప్పులు చేసి నాగళ్లు ట్రాక్టర్లు, కూలీలను వినియోగించి పత్తి గింజలు నాటారు. సరైన పదును లేక కొన్ని కొన్ని మొలకెత్తడం,కొన్ని మెలకెత్తక పోవడంతో తీవ్ర మనోవేధనకు గురవుతున్నారు.అంతేకాకుండా పత్తితోపాటు గడ్డి పెరగడంతో గుంటుకకొట్టినా,దంతె కొట్టినా అనుకున్న స్థాయిలో గడ్డి తొలగించడం రైతుకు కష్టతరంగా మారింది.అత్యధికంగా కూలీరేట్లుకూడా పెరిగి అప్పు చేసి మరీ పనులు చేసిన రైతు ఆ చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక తీవ్ర ఆంధోళకు గురవుతున్నారు.వర్షాలు పడి పత్తిపంటలు పండి మంచిదిగుబడి వచ్చి అప్పులు తీర్చుకోవచ్చున్న రైతు ఆశలు అడియాశలయ్యాయి.సరైన సమయంలో వర్షాలు కురకపోవడంతో రైతాంగం కళ్లలో వత్తులు వేసుకుని ఆకాశంవైపు వచ్చిపోయే మేఘాలను చూస్తూ వర్షాలు పడితే బాగుండును అని ఎదురు చూస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏటా రైతు పెట్టుబడి సాయం అందిస్తున్నా, రైతులకు ఎకరా పత్తిచేను సాగుకు కూలీలు,ట్రాక్టర్లు, దంతె కొట్టడం, క్రిమి సంహారక మందులు,తదితర ఖర్చులు 30 వేలనుండి



40వేల వరకు అవుతున్నాయి.గత ఏడాది గిట్టుబాటు ధర లభించకు రైతుల నివాసాలలో పంట నిల్వాలు చేసుకుని చివరికి గిట్టుబాటు ధర రాక నష్టపోయారు.ఈ క్రమంలో ఈ సంవత్సరం వేసిన పంటకు పెట్టుబడులు, చేసిన కష్టం,గిట్టుబాటు ధర వస్తాయో లేదోనని తీవ్ర నిరాశ నిస్పృహలకు గురువుతున్నారు.

# గిరిజనుల అభ్యున్నతికి కెసిఆర్ ప్రాధాన్యత

### ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*చింతపల్లి,19సెప్టెంబర్,ప్రభావార్త:*



గిరిజనుల అభ్యున్నతికి,సంక్షేమానికి సిఎం కెసిఆర్ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం మన ఊరు మన ప్రభుత్వం మన పథకాలు కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం బోత్య తండాలో 70లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం ఆయన శంకుస్థాపన ,ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో గిరిజనుల అభ్యున్నతికి ఎనలేని ప్రాధన్యత ఇవ్వడంతో పాటు వారి జీవితాలలో కొత్త వెలుగులు నింపారని అన్నారు.వారి అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యసాగర్ రావు, స్థానిక సర్పంచ్ కొర్ర దీప్‌లాల్ నాయక్, ఎంపిటిసి చందు నాయక్, ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్‌నాయక్, రైతువిభాగం అధ్యక్షులు మర్రు రామారావు, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కొర్ర లాలు నాయక్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకలు చింతకుంట్ల విజయ్, రాములు, బిచ్యనాయక్, బాల్ సింగ్‌నాయక్, దంగేటికార్ ప్రసాద్, రమావత్ బీమా నాయక్, సిమర్ల కృష్ణ యాదవ్, దాసరి తిరుపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకొండూరు గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే కూసుకుంట్ల

*చౌటుప్పల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం చిన్నకొండూరు గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను, మౌళిక సదుపాయాల కోసం చేపట్టాల్సిన పనులను ప్రజలతో కలిసి పర్యటించి తెలుసుకున్నారు. గ్రామంలో వీధులన్నింటిని సిసి రోడ్లు చేపట్టాలని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్, ఢిల్లీ మాదవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చెక్క



శ్రీనివాస్, నాయకులు నరసింహా, బండ్ల బాగ్యమ్మ, శ్రీకాంత్, దోర్నాల సత్తిబాబు, కానుకుర్తి శివకుమార్, దోర్నాల నరేష్, జంగయ్య, బండ్ల మధు, చెక్క శివ తదితరులున్నారు.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ర్యాలీ

*నిడమనూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలో అఖిలపక్ష నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్బంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇంచార్జి ముచ్చ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికమన్నారు. వైకాపా ప్రభుత్వం రాజకీయ కక్షతో అక్రమ అరెస్టులకు పాల్పడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మాజీ ఎంపిపి చేకూరి హనుమంతరావు, సమన్వయకర్త కట్టా నరసింహా రావు, నల్లబోతు వెంకటేశ్వర్లు, కోమటి వెంకన్న, సత్తిబాబు, చంద్రశేఖర్, అనిల్, చంద్రం, విజయ్ భాస్కర్, ఉష, చిన్ని, ఈశ్వర్, బాలయ్య, అశోక్, తిరుపతయ్య, కృష్ణమూర్తి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గ్యాస్ సిలిండర్లు పట్టుకున్న అధికారులు

*నాంపల్లి,19సెప్టెంబర్,ప్రభావార్త:*



నాంపల్లిలోని హెచ్‌పి గ్యాస్ గోదాం నుండి అక్రమంగా సిలిండర్లను ప్రైవేట్ వాహనంలో తరలి స్తుండగా రెవెన్యూ అధి కారులు పట్టుకున్నారు. వివరాల ప్రకారం నాంపల్లిలోని హెచ్‌పి గ్యాస్ గోదాం నుండి అక్రమంగా 31 సిలిండర్లను తరలిస్తుండగా స్థానికులు తహసీల్దార్ దేవ్ సింగ్‌కు సమాచారం అందించడంతో రెవెన్యూ అధికారి దయాకర్‌రెడ్డి గోదాం వద్దకు చేరుకుని సిలిండర్లతో ఉన్న వాహనాన్ని మంగళవారం పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ విషయంపై తదుపరి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ దేవ్ సింగ్ వెల్లడించారు.

## మునుగోడు వార్త

# ఘనంగా విఘ్నేశ్వరుడి పూజలు

*చండూరు,19సెప్టెంబర్,ప్రభావార్త:*



వినాయ చవితి పండుగను పురస్కరించుకుని వాడవాడల చిన్న పెద్ద తేడా లేకుండా భక్తి శ్రద్దలతో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి ఘనంగా సంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహించారు.చండూరు మున్సిపాలిటి కేంద్రంలో భగత్‌సింగ్ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయ విగ్రహం వద్ద సీనియర్ జర్నలిస్టు గంట శ్రీను,విజయ దంపతులు రెండవ రోజు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సోము కృష్ణయ్య, పంతులు రాజు, గంట శివ, భార్గవి,సత్తమ్మ, రామచంద్రయ్య, బొమ్మరగోని సైదులు, జగదీష్,బన్నీ, వంశి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో సరుకుల పంపిణి

### .... సిడిపివో కవిత


*చండూరు,19సెప్టెంబర్,ప్రభావార్త:*



గర్భిణిలకు ,చిన్నారులకు పౌష్టికాహారంలోపం తలెత్తకుండా ఉండటానికి అంగన్వాడీ కేంద్రాలలో సరుకులను పంపిణి చేసినట్లు మునుగోడు ఐసిడిఎస్ సిడిపివో కవిత తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు గత కొద్దిరోజులుగా సమ్మెలో ఉండటంతో సరుకుల పంపిణి నిలిచిపోయిందని ఉన్నతాధికారుల సూచన మేరకు చండూరు పురపాలిల్లోని కేంద్రాలలో మంగళవారం 15రోజులకు సరిపడా కోడిగుడ్లు, పాలు, బాలామృతం తదితర సరుకులు రిసోర్స్ పర్సన్స్ ద్వారా పంపిణి చేశామని తెలిపారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ ఏసిడిపిఓ వెంకటమ్మ, సుజాత, సరస్వతి,రంగమ్మ, పారిజాత, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవితను కలిసిన మల్లేష్‌గౌడ్

*కట్టంగూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*



పార్లమెంట్లో మహిళా బిల్లు కోసం అహర్నిశలు కృషి చేసిన భారత జాగృతి సంస్థ జాతీయ అధ్యక్షురాలు, తెలంగాణ శాసనమండలి సభ్యురాలు, మాజీ ఎంపి కల్వకుంట్ల కవితను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్‌గౌడ్ మంగళవారం కవిత నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన గణనాథులు

మొదటి పేజీ తరువాయి

దాతల సహకారంతో ఉత్సవ కమిటీ సభ్యులు వేడుకలను భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించారు. వినాయక మండపాలపై పోలీసులు నిఘా వుంచారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకొని అనుమతి తీసుకున్న వారు మాత్రమే విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసుశాఖ సూచించడంతో ఉత్సవ కమిటీ సభ్యులు నిబంధనలు పాటించక తప్పలేదు. సూర్యాపేట జిల్లాలోని 23 మండలాలు 475 గ్రామాలు 5 మున్సిపాలిటీల పరిధిలో ఎక్కువ సంఖ్యలో విగ్రహాలను ఏర్పాటు చేసి వేడుకలు జరుపుకున్నారు. ఎన్నికల సమయం కావడంతో వివిధ పార్టీ ల నాయకులు కూడా వేడుకల్లో పాల్గొని భక్తులను, ఓటర్లను కలుసుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులకు తమ వంతు ఆర్థిక సహాయ సహకారాలు కూడా అందిస్తున్నారు. సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో జరిగిన వినాయకచవితి వేడుకల్లో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి దంపతులు, కుటుంబసభ్యులు ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. చేపట్టిన పనులన్నీ నిర్విఘ్నంగా పూర్తి అవ్వాలని విఘ్నేశ్వరుడి అనుగ్రహం అందరిపై ఉండాలని మంత్రి అన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, ఎస్‌పి రాజేంద్రప్రసాద్ పలువురు జిల్లా అధికారులు, నాయకులు మంత్రితో పాటు ఈ వేడుకల్లోపాల్గొన్నారు. అదే విధంగా నల్లగొండ జిల్లా తిప్పరినత మండలం పజ్జూరుకు చెందిన ముస్లిం యువకుడు ఎస్‌కె మజీద్ వినాయకవ్రతకల్పం తయారుచేశాడు. మంత్రి జగదీష్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు వ్రతకల్పంలో పేర్కొంటూ పుస్తకరూపంలో రూపొందించారు. సూర్యాపేటలో ఈవిషయం చర్చనీయాంశమైంది. ఇంటింటికి సదరువ్రతకల్ప పుస్తకాలు అందజేశారు. వినాయక చవితి వేడుకల్లో ఈ పుస్తకాలు ఆకర్షణగా నిలిచాయి. సూర్యాపేట పట్టణంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి చేర్చాలని నిర్ణయించి వ్రతకల్పం




పుస్తకాలను ప్రచురించి అందజేయడం ప్రజలు, పార్టీ శ్రేణుల్లో సైతం చర్చనీయాంశమైంది. సూర్యాపేట పట్టణంలోని పలు వినాయక మండపాల వద్ద జరిగిన ప్రత్యేక పూజల్లో మంగళవారం మంత్రి జగదీష్‌రెడ్డి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఎస్‌పి రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు వినాయక మండపాలను బాంబుస్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సెక్యూరిటీ సిబ్బంది ముందస్తుగా హైసెక్యూరిటీని పరిశీలించారు. దైవదర్శనం పూజల నిమిత్తం మండపాల వద్దకు వచ్చే భక్తులకు భద్రత కల్పించడంలో భాగంగా సెక్యూరిటీ భద్రతా పరిశీలన చేశారు. యువత జాగ్రత్తగా ఉండాలని ఎస్‌పి సూచించారు. సామరస్యం, సోదరభావం పెంపొందేలా ఉత్సవాలు జరుపుకోవాలని ఎస్‌పి రాజేంద్రప్రసాద్ కోరారు. ఎలాంటి సమస్యలు సృష్టించకుండా భక్తిభావంతో వేడుకలు జరుపుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. విద్యుత్ వినియోగం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పటిష్టమైన నిఘా నీడలో వేడుకలు జరిగేలా పోలీసుశాఖ చర్యలు తీసుకుంటుంది. జిల్లా వ్యాప్తంగా గణేష్ నవరాత్రులు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంది : మాజీ ముఖ్యమంత్రి నబాంటుకి



ఇంటింటికి కాంగ్రెస్ హామీ కార్డులను అందజేస్తున్న దృశ్యం

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19 : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తుందని అరుణాచల్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నబాంటుకి అన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడ విజయభేరి సభలో సోనియాగాంధీ ఆవిష్కరించిన 6 హామీల గ్యారెంటీ కార్డులను కుందూరు జానారెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి తో కలిసి సోమవారం హాలియా మున్సిపాలిటీలో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500లకే గ్యాస్ సిలిండర్, ప్రతి మహిళకు నెలకు 2500, ఫించన్ 4వేల రూపాయలు, రైతులు, కౌలురైతులకు ప్రతి ఏటా ఎకరాకు 15వేలు, కూలీలకు 12వేల రూపాయలతో పాటు అన్ని హామీలను నేరవేరుస్తుంద న్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నిడమనూరు జెడ్‌పీటీసీ నందికొండ రామేశ్వరీమట్టారెడ్డి, అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, తిరుమలగిరి అధ్యక్షులు కృష్ణానాయక్, వెంపటి శ్రీనివాస్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, మజహర్, పగడాల నాగరాజుయాదవ్, పిల్లి అంజనేయులు, తక్కెళ్లపల్లి సైదులు, కాసాని చంద్రశేఖర్, జూపల్లి శ్రీనివాస్, రాజేందర్‌రెడ్డి, సాజిద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# తుది ఓటర్ జాబితా పారదర్శకంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలి

ఉమ్మడి జిల్లా ఎల్రక్టోల్ అబ్జర్వర్ నిర్మల



భువనగిరి, ప్రభాతవార్త : తుది ఓటరు జాబితా పారదర్శకంగా పక్కాగా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా ఎలక్టోరల్ అబ్జర్వర్ నిర్మల సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలతో ఆమె మండలాల వారీగా ఫారం 6,7,8 దరఖాస్తులపై సమీక్షించారు. తుది ఓటరు జాబితా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా పక్కాగా రూపొందించాలని అధికారులను సూచించారు. ప్రతివారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారికి ఫాం 6,7,8 మార్పులు, చేర్పులు తొలగింపు సంబంధించిన దరఖాస్తు వివరాలను అందించడం జరుగుతున్నదని, మీ దృష్టికి ఏమైనా సమస్యలు వస్తే తెలియజేయాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచిస్తూ అందరి సహకారంతో తుది ఓటరు జాబితా రూపొందుతుందని తెలిపారు. ఓటరు జాబితాలో గ్రామస్థాయి నుండి వివిధ స్థాయిలలో ఉండే ప్రముఖుల పేర్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని, ఫారం 6,7,8 సంబంధించిన దరఖాస్తులను ఎలాంటి పెండింగ్ లేకుండా వారం రోజుల్లోపు పరిష్కరించి ఆన్‌లైన్ పూర్తి చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఏ.భాస్కరరావు వివరిస్తూ గత సెప్టెంబర్ 26,27 ఈ నెల 2,3 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాల ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని,



జిల్లాలోని 421 గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో ట్రాక్టర్ల ద్వారా ఓటరు నమోదుపై ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని, ప్రతి బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వివరాలను అందించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి మాట్లాడుతూ .. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటు నమోదు, ఓటరు చైతన్యంపై విద్యా సంస్థలలో స్వీప్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరుగా నమోదు చేసే కార్యక్రమాలు చేపట్టినట్లు, మహిళా సమాఖ్య సంఘాల సమావేశాలలో కూడా ఓటరు నమోదు కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి పి.అమరేందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బహుజన సమాజ్ పార్టీ నుండి బట్టు రామచంద్రయ్య, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ప్రోత్నక్ ప్రమోద్‌కుమార్, కూర వెంకటేశం, ఈరపాక నరసింహ, సీపీఎం నుండి బట్టుపల్లి అనురాధ, భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి కిరణ్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరచారి, తహసిల్దార్లు డిప్యూటీ తహసిల్దార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ల నిర్లక్ష్యం రోగి మృతి

– నల్లగొండలో సంకల్ప ప్రైవేట్ ఆస్పత్రి నిర్వాకం

–న్యాయం చేయాలంటూ ఆస్పత్రిని ముట్టడించిన బంధువులు



నల్లగొండటౌన్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : నల్లగొండలో ప్రైవేట్ హాస్పటల్స్ నిర్వాకం రోజు రోజుకు మితిమీరి పోతుంది. అధికారులు పట్టించుకోరు. పోలీసుల అండదండలతో మూడు పువ్వులు, ఆరు కాయలు అన్న తీరులో నిరుపేదల దగ్గర వైద్యం పేరుతో అధిక డబ్బులు వసూలు చేయడమే గాకుండా వారి ప్రాణాలకు ఎలాంటి హామీ ఉండదు అనేది మరోసారి నిరూపించింది. నల్లగొండ సంకల్ప మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రికి సోమవారం ఉదయం 10గంటలకు తలనొప్పితో బాధపడుతూ ఉరుమడ్ల గ్రామానికి చెందిన పల్లపు లింగయ్య (50) ఆస్పత్రిలోచేరారు. చేరిన 24 గంటలలో ఆయన ప్రాణం తీశారు. దోసుకు మించిన మాత్రలు వేయడం, నిర్లక్ష్యంగా చికిత్స చేయడం వల్లనే లింగయ్య చనిపోయాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే లింగయ్య మృతిచెందాడని ఆయనకుటుంబ సభ్యులు డాక్టర్లను నిలదీయగా కుటుంబసభ్యులపై ఆస్పత్రి సిబ్బంది తమపై దాడి చేసినట్లు బంధువులు తెలిపారు. విషయం తెలుసుకున్న వన్‌టౌన్ సిఐ సత్యనారాయణ హుటా హుటిన ఆస్పత్రికి చేరుకున్నారు. ఆస్పత్రిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్త్ చేశారు. పోలీసులు బాధితుల తరఫున కాకుండా ఆస్పత్రి వారికి మద్దతుగా వ్యవహరించడం ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తున్నట్లు మృతుని బంధువులు తెలిపారు.

### ఆస్పత్రి డాక్టర్ల వివరణ..

పల్లపు లింగయ్యకు మా వద్ద చికిత్స కోసం సోమవారం ఆస్పత్రికి వచ్చారు. అతనికి టిబి జబ్బు ఉంది. ఆస్పత్రిలో చికిత్స సరిగానే చేశాము. కానీ ఆయన శరీరం సహకరించలేదు. ఆయన గుండెపోటుతో చనిపోయారని ఆస్పత్రికి చెందిన డాక్టర్ కరీముల్లా, డాక్టర్ దిలీప్ తెలిపారు. అన్ని రకాలుగా వ్యక్తిని కాపాడటానికి ప్రయత్నం చేశాం కానీ కాపాడలేకపోయాం అని అన్నారు.

## పునరావాస చర్యలు వేగవంతం చేయాలి : కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ: జిల్లాలో చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులు, సంబంధించి భూసేకరణ, నష్టపరిహారం చెల్లింపులు,ఆర్‌అండ్‌బి కింద పునరావాస చర్యలు వేగవంతంచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో డిండి ఎత్తిపోతల పథకంకింద చేపట్టిన రిజర్వాయర్ల నిర్మాణ భూనిర్వాసితులు,ఏయంఆర్‌పి ప్రాజెక్టుల సంబంధించి భూసేకరణ నిర్వాసితులకు చెల్లింపు, పునరావాస చర్యలు ప్రగతిపై స్థానిక అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ కలిసి భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు, ఇరిగేషన్ రెవిన్యూ, అటవీ, ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ప్రాజెక్టుల వారీగా సమీక్షించారు.డిండిఎత్తిపోతల పథకంకింద నిర్మాణం చేస్తున్న గొట్టిముక్కల, శివన్నగూడెం, చింతపల్లి రిజర్వాయర్ ఏయంఆర్‌పి కింద, పెండ్లిపాకల రిజర్వాయర్,ఉదయ సముద్రం నిర్వాసితులకు భూ సేకరణ,నష్టపరిహారంచెల్లింపుల ఆర్‌అండ్‌బి పనులపై సమీక్షించారు.చింతపల్లి రిజర్వాయర్ ముంపు నిర్వాసితులకుపరిహారం చెల్లింపుకు ఉద్యాన శాఖ, ఎక్సైజ్, ఆర్‌అండ్‌బి మిషన్ భగీరథశాఖలు నిర్మాణాలు,చెట్లు విలువకట్టి నివేదిక ఇవ్వాలి ఆదేశించారు.పెండ్లిపాకల రిజర్వాయర్ కింద ముంపుకు గురయ్యే గుడి తండా, హర్యా తండా, కారో బార్ తండా, పత్యా తండా నిర్వాసితులకు ఆర్‌అండ్‌బి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఉదయ సముద్రం రిజర్వాయర్ భూ సేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణంకొరకుంగా అటవీ భూములను సేకరణ చేస్తే ప్రత్యామ్నాయంగా భూములు సేకరణ వేగవంతం చేయాలనిఅన్నారు. ఈసమావేశంలో స్పెషల్ కలెక్టర్ హరిసింగ్,ఎస్‌డిసి యూనిట్ 2 దామోదరరావు, స్పెషల్ కలెక్టర్ పి.ఎ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.